RNI No. APTEL/2009/28868


# సిటిజన్ టైమ్స్

ప్రజా సమస్యలపై పోరాటమే మా లక్ష్యం

తెలుగు దినపత్రిక

CITIZEN TIMES TELUGU DAILY

VOLUME: 17 | సంపుటి : 17 | ISSUE: 246 | సంచిక :246 | EDITOR: KANCHERLA SANDEEP KUMAR | ఎడిటర్ : కంచర్ల సందీప్ కుమార్ | VISAKHAPATNAM | విశాఖపట్నం | 1-4-2026 | 1-4-2026 | Pages: 8 | పేజీలు : 8 | Rs: 2/- | రూ: 2/-



# ప్రతి నెలా 4వ శనివారం

# ‘స్వర్ణాంధ్ర పాపులేషన్ మేనేజ్‌మెంట్’...

### ప్రజారోగ్యంపై సీఎం చంద్రబాబు కీలక సమీక్ష

### ఏపీలో చేనేతలకు ‘పవర్’ గిఫ్ట్...

### క్వాంటం హబ్‌గా ఏపీ... అమరావతి వ్యాలీపై సీఎం చంద్రబాబు కీలక భేటీ



**అమరావతి, సిటిజన్ టైమ్స్**

రాష్ట్రంలో ప్రజారోగ్యాన్ని మెరుగుపరిచేందుకు ప్రతి ఒక్కరూ ఒక ఉద్యమంలా కృషి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. ఏప్రిల్ నుంచి ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రజల్లోకి వెళ్లి ఆరోగ్య పరిరక్షణపై దృష్టి సారించాలని ఆదేశించారు. ఇందులో భాగంగా, ప్రతి నెలా నాలుగో శనివారాన్ని ‘స్వర్ణాంధ్ర పాపులేషన్ మేనేజ్‌మెంట్’ దినంగా పాటించాలని, ఆ రోజున గ్రామసభలు, హెల్త్ క్యాంపులు, అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలని సూచించారు. మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో ‘సంజీవని’ ప్రాజెక్టుపై నిర్వహించిన సమీక్షలో ఆయన ఈ కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ప్రస్తుతం చిత్తూరు జిల్లా, కుప్పం, నారావారిపల్లెలో విజయవంతంగా అమలవుతున్న సంజీవని ప్రాజెక్టును జూలై నాటికి రాష్ట్రవ్యాప్తంగా విస్తరించాలని సీఎం స్పష్టం చేశారు. రాబోయే ఏడాదిలో రాష్ట్రంలో 56.40 లక్షల మందికి వైద్య పరీక్షలు నిర్వహించాలని లక్ష్యంగా నిర్దేశించారు. ఈ పరీక్షల ఫలితాలను 48 గంటల్లోనే నేరుగా వారి వాట్సప్‌కు పంపాలని ఆదేశించారు. దీనికోసం 904 మొబైల్ మెడికల్ యూనిట్లు అవసరమవుతాయని, రూ.162 కోట్ల వ్యయం అవుతుందని అధికారులు వివరించగా, ముఖ్యమంత్రి వెంటనే ఆమోదం తెలిపారు. సంజీవని డిజిటల్ నెర్వ్ సెంటర్ డేటాబేస్‌లో ఇప్పటికే 3.14 లక్షల మంది నమోదు చేసుకున్నారని అధికారులు తెలిపారు. ప్రతి వ్యక్తి హెల్త్ రికార్డును ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేస్తూ, భవిష్యత్తులో వైద్య ఖర్చులు తగ్గించేలా నివారణ ఆరోగ్య చర్యలపై (ప్రివెంటివ్ హెల్త్) దృష్టి పెట్టాలన్నారు. ఈ సమీక్షలో భాగంగా ఐదు కీలక అంశాలతో ‘ఏపీ హెల్త్ మేనేజ్‌మెంట్ పాలసీ’ని తీసుకురావాలని సీఎం అధికారులను ఆదేశించారు. మాతృత్వ, శక్తి, నైపుణ్యం, క్షేమ, సంజీవని అనే 5 పిల్లర్లతో ఈ పాలసీని పటిష్టంగా రూపొందించాలన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్ ద్వారా రాష్ట్రంలో ‘యూనివర్సల్ హెల్త్ పాలసీ’ అమలుపైనా చర్చించారు. మరోవైపు, అనవసర సిజేరియన్లను నివారించాలని, అత్యవసరమైతే తప్ప సాధారణ ప్రసవాలకే ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు. సిజేరియన్లు 20 శాతానికి మించితే తప్పనిసరిగా ఆడిటింగ్ చేయాలని ఆదేశించారు. వైద్యారోగ్య శాఖలో ఖాళీలను రేషనలైజేషన్ ద్వారా భర్తీ చేయాలని, పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీల నిర్మాణంపై దృష్టి సారించాలని సూచించారు. ఈ సమావేశంలో వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్, వైద్యారోగ్య శాఖ కార్యదర్శి సౌరబ్ గౌర్, సంయుక్త కార్యదర్శి రోణంకి గోపాలకృష్ణ పాల్గొన్నారు.

**ఏపీలో చేనేతలకు ‘పవర్’ గిఫ్ట్... రేపటి నుంచే!**

ఆంధ్రప్రదేశ్‌లోని చేనేత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మక కానుక అందించింది. ఎన్నికల ముందు ఇచ్చిన

తరువాయి 2లో..

# శబరిమల గోల్డ్ స్కాంపై మోదీ మాట్లాడరేం?

### స్మార్ట్ సిటీ మిషన్ ఓ అసంపూర్ణ పథకం



**న్యూస్ డెస్క్, సిటిజన్ టైమ్స్**

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రధాని నరేంద్ర మోదీపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కేరళలోని కన్నూరులో జరిగిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడుతూ.. సీపీఐ (ఎం) ఏమాత్రం వామపక్ష పార్టీ కాదని, అతివాద రైట్‌వింగ్ పార్టీ అని పేర్కొన్నారు. సిద్ధాంతాలకు వ్యతిరేకంగా ఆ పార్టీ నేతలు భాజపాతో జత కట్టారని

తరువాయి 2లో..

# మహిళలకు నెలకు రూ.3వేలు..

### అస్సాంలో భాజపా మ్యానిఫెస్టో విడుదల



**న్యూస్ డెస్క్, సిటిజన్ టైమ్స్**

అస్సాం అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో.. భాజపా మంగళవారం మ్యానిఫెస్టోను విడుదల చేసింది. ఇందులో

తరువాయి 2లో..


# ప్రపంచ అశాంతికి సాంస్కృతిక వారసత్వమే పరిష్కారం: ప్రధాని మోదీ

### ‘వికాస్ భీ, విరాసత్ భీ’కి ఇది నిదర్శనమన్న గుజరాత్ ప్రభుత్వం

**న్యూస్ డెస్క్, సిటిజన్ టైమ్స్**

ప్రపంచం అస్థిరత్వంతో సతమతమవుతూ, అశాంతి జ్వాలలతో దహించుకుపోతున్న క్లిష్ట సమయంలో సాంస్కృతిక వారసత్వమే మానవాళికి మార్గం చూపుతుందని ప్రధాని నరేంద్ర మోదీ ఉద్ఘాటించారు. ఇవాళ మహావీర్ జయంతి సందర్భంగా గుజరాత్‌లోని గాంధీనగర్‌లోని కోబా తీర్థ్‌లో ఏర్పాటు చేసిన ‘సమ్రాట్ సంప్రతి మ్యూజియం’ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఈ మ్యూజియం ఇచ్చే సందేశం కేవలం భారతదేశానికే కాకుండా యావత్ ప్రపంచానికి అత్యంత కీలకమని

తరువాయి 2లో..



# కార్యకర్త కుటుంబానికి మంత్రి లోకేశ్ అండ...

### జీవితాంతం తోడుగా ఉంటానని భరోసా



**అమరావతి, సిటిజన్ టైమ్స్**

తెలుగుదేశం పార్టీ కార్యకర్తల కుటుంబాలకు ఆపద వస్తే అండగా నిలవడంలో ముందుండే ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్, మరోసారి తన ఉదారతను చాటుకున్నారు. గతేడాది విద్యుత్ ప్రమాదంలో మరణించిన కర్నూలు జిల్లాకు చెందిన పార్టీ కార్యకర్త ఎమ్. అర్జున్ కుటుంబానికి జీవితాంతం అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. వారి కుటుంబ బాధ్యతను తాను తీసుకుంటున్నట్లు ప్రకటించి, వారికి ధైర్యం చెప్పారు. మంగళవారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయానికి అర్జున్ కుటుంబ సభ్యులను మంత్రి లోకేశ్ ప్రత్యేకంగా ఆహ్వానించారు. అర్జున్ తల్లిదండ్రులైన మస్టిక్ మద్దిలేటి, రాణి, సోదరి కోమలితో ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకుని, అర్జున్ మరణం పట్ల తన

తరువాయి 2లో..

# కేంద్ర ఉద్యోగులకు శుభవార్త..

### 8వ వేతన సంఘం ఏర్పాటు..

### జీతాలు భారీగా పెరిగే ఛాన్స్!

### ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్‌దే కీలక పాత్ర



**న్యూస్ డెస్క్, సిటిజన్ టైమ్స్**

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న 8వ కేంద్ర వేతన సంఘాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ కమిషన్ తన సిఫార్సులను సమర్పించేందుకు 18 నెలల గడువు విధించింది. దీంతో లక్షలాది మంది ఉద్యోగుల జీతభత్యాలు, పెన్షన్ల సవరణకు మార్గం సుగమమైంది. కొత్త వేతనాలు 2026 జనవరి 1 నుంచి

తరువాయి 2లో..

# పవన్ కల్యాణ్ శాఖకు జాతీయ స్థాయిలో అవార్డుల పంట..

### 24వ స్థానం నుంచి అగ్రస్థానానికి ఏపీ

### ‘జల్ సంచయ్ - జన్ భాగీదారీ’ కార్యక్రమంలోనూ ఏపీ అగ్రస్థానాన్ని కైవసం



**అమరావతి, సిటిజన్ టైమ్స్**

ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ శాఖ జాతీయ స్థాయిలో సత్తా చాటింది. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నేతృత్వం వహిస్తున్న ఈ శాఖకు ఏకంగా ఐదు జాతీయ పురస్కారాలు లభించాయి. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, స్థానిక సంస్థల బలోపేతం, సేవల విస్తరణలో కనబరిచిన అత్యుత్తమ పనితీరుకు గానూ కేంద్ర గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖ ఈ అవార్డులను ప్రకటించింది.

**వివరాల్లోకి వెళితే...** రాష్ట్రీయ గ్రామస్వరాజ్ అభియాన్, జల్ సంచయ్–జన్ భాగీదారి అనే రెండు కీలక విభాగాల్లో ఏపీ

తరువాయి 2లో..



# దద్దరిల్లిన ఇస్ఫహాన్.. బంకర్ బస్టర్లతో దాడి

**న్యూస్ డెస్క్, సిటిజన్ టైమ్స్**

ఇరాన్‌లో అణుకేంద్రాలు ఉన్న కీలక నగరం ఇస్ఫహాన్‌పై అమెరికా భీకర స్థాయిలో విరుచుకుపడింది. ఆయుధ నిల్వలు ఉన్న ఓ డిపోపై 2వేల పౌండ్ల బంకర్ బస్టర్‌లతో దాడి చేసింది. దీంతో అక్కడ భారీగా మంటలు చెలరేగాయి. అమెరికా అధికారులను ఉటంకిస్తూ ‘వాల్‌స్ట్రీట్ జర్నల్’ ఈ విషయాన్ని పేర్కొంది. ఈ దాడికి సంబంధించిన వీడియోను అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ట్రూత్ సోషల్‌లో పోస్టు చేశారు. దాడికి సంబంధించి ఆయన ఎలాంటి వివరణ ఇవ్వలేదు. అయితే, ఆయుధ నిల్వలు ఉన్న ఓ డిపోపై అమెరికా– ఇజ్రాయెల్ ఈ దాడులు చేశాయని మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. దాడుల నేపథ్యంలో ఈ ప్రాంతంలో వరుస పేలుళ్లు చోటుచేసుకోగా.. భారీగా మంటలు ఎగసిపడుతున్నాయి. దీనిపై ఇరాన్ ఇంకా ఎలాంటి ప్రకటన చేయలేదు. కాగా.. ఇరాన్ సుమారు 540 కిలోల యురేనియం నిల్వలను ఇస్ఫహాన్‌లో ఓ భూగర్భ కేంద్రానికి తరలించినట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి. మరోవైపు.. తమతో ఒప్పందం కుదుర్చుకోకపోతే.. ఆ దేశంలో భారీ విధ్వంసాన్ని సృష్టిస్తామని ట్రంప్ హెచ్చరించారు. ఈ పరిణామాల నేపథ్యంలో

తరువాయి 2లో..

## ఎడిటోరియల్

# ఎంత దాచాలన్నా.. బాబు బయటపెట్టేస్తున్నారు..!

పార్టీ పరంగా క్షేత్రస్థాయిలో జరుగుతున్న పరిణామాలు.. నాయకులు వ్యవహరిస్తున్న తీరు.. వంటివాటిని సహజంగానే రాజకీయ కోణంలో చూసినప్పుడు.. ఏ పార్టీ కూడా బయట పెట్టదు. సాధ్యమైనంత వరకు సర్దుకుపోయే ధోరణితోనే వ్యవహరిస్తుంది. ఎందుకంటే.. తామే తమ నాయకుల పనితీరుపై విమర్శలు చేస్తే.. ప్రత్యర్థులకు మరిన్ని ఆయుధాలు అందించినట్టు అవుతుందని నాయకులు భావిస్తారు. అందుకే కీలక ఆరోపణలు వచ్చినప్పుడు..మౌనంగా ఉంటారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న నాయకులకు సరిదిద్దుకోవాలని సందేశాలు.. సూచనలు చేస్తారు. ఈ తరహా పరిణామం.. గతంలో వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు కూడా జరిగింది. అప్పట్లో హిందూపురం ఎంపీ గోరంట్ల మాధవ్ న్యూడ్ వీడియోలు వెలుగు చూసినప్పుడు.. పెద్ద రచ్చే అయింది. ఆయనపైచర్యలకు సొంత పార్టీ నాయకులే పట్టుబట్టారు. అయినా.. వైసీపీ ఎలాంటి చర్యలు తీసుకోలేదు. పైగా సమర్థించింది. ఇక, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలోని అనంతబాబు వ్యవహారంలోనూ ఇలానే చేసింది. ఆయన తన డ్రైవర్ శవాన్ని డోర్ డెలివరీ చేసిన ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఇప్ప టికీ ఆ కేసు విచారణ కొనసాగుతోంది. అయినా.. వైసీపీ పెద్దగా ఆ విషయాన్ని పట్టించుకోలేదు. కట్ చేస్తే.. ఇప్పుడు ఇంత పెద్ద నేరాలు.. ఘోరాలు టీడీపీ నేతల మధ్య కనిపించకపోయినా.. ప్రజలను పట్టించుకోక పోవడమే కాదు.. స్థానిక టీడీపీ నాయకులను కూడా లెక్కచేయని ఎమ్మెల్యేలు ఉన్నారనడంలో సందేహం లేదు. ఈ విషయం పార్టీకి కూడా తెలుసు. అనేక మందిపై ఆరోపణలు కూడా వచ్చాయి. అయితే.. ఎప్పటికప్పుడు.. ఈ విషయంలో పార్టీ సదరు నాయకులను హెచ్చరస్తూనే ఉంది. పద్ధతి మార్చుకోవాలని చెబుతూనే ఉంది. అయినా.. కొందరు నాయకులు వినిపించుకోవడం లేదు. అయితే.. ఇక ఎన్నాళ్లని ఊరుకుంటాం.. ఎన్నాళ్లని మనసులోనే దాచుకుంటాం.. అనుకున్నారో ఏమో.. తాజాగా సీఎం చంద్రబాబు ఇలాంటి ఎమ్మెల్యేలపై నిప్పులు చెరిగారు. ముఖ్యంగా సూళ్లూరు పేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ పేరును ఉటంకిస్తూ.. తీవ్ర వ్యాఖ్యలు చేయడం సంచలనంగామారింది. "ఇలాంటి వారికి ఒకటే చెబుతున్నా.. పార్టీ తరఫున మీరు గెలిచారంటే కార్యకర్తల కష్టంతోనే గెలిచారని గుర్తు పెట్టుకోవాలి. వారు లేకపోతే.. మీరు లేరు.. నేనే లేను. కార్యకర్తలకు మాట్లాడే అవకాశం ఇవ్వండి. అసలు అప్పాయింట్‌మెంటు ఎందుకు.. ? కార్యకర్తలనుకలిసే తీరిక కూడా లేకుండా ఏం చేస్తున్నారు. ఇదే కొనసాగితే.. ఇక ఇంటికే!-- అని చంద్రబాబు హెచ్చరించారు. ఆయన నేరుగా వెలవల పేరును ప్రస్తావించినా.. రాష్ట్రంలోని అందరికీ వినిపించేలా తన మనసులో మాటను చెప్పేయడం గమనార్హం. మరి నాయకులు మారతారో లేదో చూడాలి.

# మహిళలకు నెలకు రూ.3వేలు..

ఉమ్మడి పౌరస్మృతి (యూసీసీ)తో పాటు మహిళలకు నెలకు రూ.3వేలు అందిస్తామంటూ పలు హామీలు ప్రకటించింది. మొత్తం 31 హామీలతో కూడిన మ్యానిఫెస్టోను అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ (ఎఅమ్ఖుత్ఖు దీఅంఖు ౹ఖుతీమ్ఖు), ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సహా పలువురు నేతలు విడుదల చేశారు. కాగా.. 126 అసెంబ్లీ స్థానాలు ఉన్న అస్సాంలో ఏప్రిల్ 9న పోలింగ్ జరగనుంది. మే 4న ఫలితాలు వెలువడనున్నాయి.

**మ్యానిఫెస్టోలోని ముఖ్యాంశాలు..**

రాజ్యాంగంలోని ఆరవ షెడ్యూల్, ఎస్టీ ప్రాంతాలు మినహా.. అస్సాం అంతటా యూసీసీ అమలు. వరదరహిత రాష్ట్రంగా చర్యలు. బంగ్లాదేశీ మియాలు ఆక్రమించుకున్న భూములను తిరిగి స్వాధీనం చేసుకోవడం. అరుణోదయ పథకం కింద మహిళలకు నెలకు రూ.3వేలు అందజేత. ఐదేళ్లలో 2 లక్షల మందికి ఉద్యోగాల కల్పన. లఖ్‌పతి దీదీ పథకం కింద 40లక్షల మంది మహిళలకు ప్రోత్సాహకాలు

## ప్రతి నెలా 4వ శనివారం

# 'స్వర్ణాంధ్ర పాపులేషన్ మేనేజ్‌మెంట్'...

హామీని నెరవేరుస్తూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం చేనేతలకు ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేయాలని నిర్ణయించింది. ఈ పథకం ఏప్రిల్ 1 నుంచి రాష్ట్రవ్యాప్తంగా అమల్లోకి రానుంది. దీని కింద చేనేత మగ్గాలకు నెలకు 200 యూనిట్లు, పవర్‌లూమ్‌లకు (మరమగ్గాలకు) 500 యూనిట్ల వరకు విద్యుత్‌ను ఉచితంగా సరఫరా చేయనున్నారు. విద్యుత్ ఛార్జీల భారాన్ని తగ్గించి, సంక్షోభంలో ఉన్న చేనేత వృత్తికి అండగా నిలవడమే ఈ పథకం ప్రధాన లక్ష్యం. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 1,04,488 చేనేత కుటుంబాలకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూరనుంది. వీరిలో సుమారు 93,000 చేనేత మగ్గాల కుటుంబాలు, 11,488 పవర్‌లూమ్ కుటుంబాలు ఉన్నాయి. ఈ పథకం అమలు కోసం ప్రభుత్వం ఏటా సుమారు రూ.150 కోట్లు ఖర్చు చేయనుంది. ఈ రాయితీ ద్వారా ప్రతి చేనేత కార్మికుడి కుటుంబానికి ఏడాదికి రూ.8,640 ఆదా కానుండగా, ఒక్కో పవర్‌లూమ్ యూనిట్‌కు ఏటా రూ.21,600 వరకు ఆర్థిక వెసులుబాటు లభిస్తుంది. ముడిసరుకు, రంగుల అద్దకం, నేత పనులకు విద్యుత్ అత్యవసరం కావడంతో, ఈ ఉచిత సరఫరా వారి ఉత్పత్తి వ్యయాన్ని గణనీయంగా తగ్గించనుంది. ఉచిత విద్యుత్ పథకంతో పాటు, చేనేత రంగాన్ని ఆదుకునేందుకు ప్రభుత్వం మరిన్ని కీలక చర్యలు చేపట్టింది. అధికారంలోకి వచ్చిన వెంటనే నేతన్నలకు ఇచ్చే పెన్షన్‌ను రూ.4 వేలకు పెంచింది. దీంతో పాటు రూ.5 కోట్ల విలువైన థ్రిఫ్ట్ ఫండ్ నిధులను సహకార సంఘాలకు విడుదల చేసింది. ఆధునిక యంత్రాల కొనుగోలుపై 90 శాతం రాయితీ, ముడిసరుకులపై 15 శాతం సబ్సిడీ వంటి ప్రోత్సాహకాలను అందిస్తోంది. చిన్న తరహా క్లస్టర్ల అభివృద్ధికి రూ.10.44 కోట్లు కేటాయించింది. అంతేకాకుండా, చేనేత ఉత్పత్తులను నేరుగా వినియోగదారులకు చేర్చేందుకు అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ వంటి ఆన్‌లైన్ వేదికలతో మార్కెటింగ్ సదుపాయం కల్పిస్తోంది. తాజాగా ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేయడం ద్వారా చేనేత కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ప్రభుత్వం మరో ముందడుగు వేసింది.

**క్వాంటం హబ్‌గా ఏపీ... అమరావతి వ్యాలీపై సీఎం చంద్రబాబు కీలక భేటీ**

ఆంధ్రప్రదేశ్‌ను క్వాంటం టెక్నాలజీ రంగంలో ప్రపంచస్థాయి కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. 2030 నాటికి ప్రపంచవ్యాప్తంగా ఉండే ఐదు గ్లోబల్ క్వాంటం హబ్స్‌లో ఒకటిగా ఆంధ్రప్రదేశ్‌ను నిలపాలన్న లక్ష్యంతో పటిష్టమైన కార్యాచరణను సిద్ధం చేస్తోంది. ఇందులో భాగంగా మంగళవారం సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన 'అమరావతి క్వాంటం వ్యాలీ- క్వాంటం హార్డ్‌వేర్ ఉత్పత్తి ఎకోసిస్టమ్' అనే అంశంపై ఉన్నతస్థాయి రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ కీలక భేటీకి జాతీయ, అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సమావేశంలో నేషనల్ క్వాంటం మిషన్ డైరెక్టర్ జేబీవీ రెడ్డి, స్టేట్ క్వాంటం మిషన్ డైరెక్టర్ సీవీ శ్రీధర్, ఐబీఎం డైరెక్టర్ అమిత్ సింఘీతో పాటు కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలైన సీడాక్, సీడాట్, డీఆర్డీఓ, బార్క్ వంటి ప్రముఖ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. త్వరలో రూపుదిద్దుకోనున్న అమరావతి క్వాంటం వ్యాలీలో క్వాంటం కంప్యూటింగ్ పరికరాల తయారీ, ఇతర హార్డ్‌వేర్, అల్గారిథమ్స్ అభివృద్ధి వంటి అంశాలపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చించారు. 'మేడ్ ఇన్ అమరావతి' విధానంతో క్వాంటం కంప్యూటర్ పరికరాలను ఉత్పత్తి చేసి ప్రపంచానికి అందించాలన్న ఆలోచనపై దృష్టి సారించారు. అమరావతి క్వాంటం వ్యాలీలో అవసరమైన మౌలిక సదుపాయాలను వేగంగా కల్పించాలని, హార్డ్‌వేర్ తయారీకి అనువైన ఎకోసిస్టమ్‌ను ఏర్పాటు చేయాలని ఈ సమావేశంలో కార్యాచరణను రూపొందించారు. పరిశోధన, ఆవిష్కరణలు, డిజైన్ల కోసం బయోఫౌండ్రీ సహా వివిధ స్టార్టప్‌లతో కలిసి పనిచేయాలని నిర్ణయించారు. క్వాంటం కంప్యూటర్ తయారీకి అవసరమైన క్రయోజనిక్స్, ఫోటోనిక్స్, పవర్ ఎలక్ట్రానిక్స్ వంటి రంగాలకు చెందిన కంపెనీల ప్రతినిధులు కూడా ఈ సమావేశంలో పాల్గొని తమ అభిప్రాయాలను పంచుకున్నారు. దేశంలోనే తొలిసారిగా క్వాంటం కంప్యూటింగ్ పాలసీని తీసుకొచ్చిన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ఇప్పటికే ఈ సాంకేతిక ప్రయాణాన్ని ప్రారంభించిందని అధికారులు ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి వివరించారు. ఈ ప్రయాణంలో భాగంగా, మేధా టవర్స్‌లో ఇప్పటికే తాత్కాలికంగా క్వాంటం కంప్యూటింగ్ మిషన్ కార్యాలయాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. జాతీయ, అంతర్జాతీయ సంస్థల భాగస్వామ్యంతో అమరావతిని క్వాంటం టెక్నాలజీకి చిరునామాగా మార్చాలని ప్రభుత్వం ఈ సమావేశంలో దృఢంగా సంకల్పించింది.

# ప్రపంచ అశాంతికి సాంస్కృతిక వారసత్వమే పరిష్కారం: ప్రధాని మోదీ

అన్నారు. అశోక చక్రవర్తి మనవడు, అహింసా మార్గాన్ని ప్రచారం చేసిన సమ్రాట్ సంప్రతి పేరుతో ఈ మ్యూజియంను ఏర్పాటు చేశారు. దేశవ్యాప్తంగా సేకరించిన జైన సమాజానికి చెందిన అమూల్యమైన కళాఖండాలను ఇక్కడ ప్రదర్శనకు ఉంచారు. వీటిలో కొన్ని 1000 సంవత్సరాల కంటే పురాతనమైనవి కావడం విశేషం. దశాబ్దాల పాటు తమ జీవితాలను అంకితం చేసి, భారతదేశం, నేపాల్ నుంచి ఈ కళాఖండాలను సేకరించిన జైన సన్యాసి ఆచార్య పద్మసాగర్ సూరీశ్వర్జీ సేవలను ప్రధాని ఈ సందర్భంగా కొనియాడారు. ఈ మ్యూజియం కేవలం కళాఖండాల భాండాగారం మాత్రమే కాదని, ఇది జైన ఆరాధనకు, సంస్కృతికి, వారసత్వ పరిరక్షణకు ఒక శక్తిమంతమైన కేంద్రమని ప్రధాని మోదీ అభివర్ణించారు. కోబా తీర్థ్ ఎంతో కాలంగా శాంతికి, ఆధ్యాత్మిక సాధనకు నెలవుగా ఉందని గుర్తుచేశారు. ఈ మ్యూజియం రూపకల్పనలో వేదాలు, పురాణాలు, ఆయుర్వేదం వంటి భారతీయ సంప్రదాయాలు ప్రతిబింబిస్తాయని, ఇది మన భిన్నత్వంలో ఏకత్వానికి నిదర్శనమని పేర్కొన్నారు. విద్యార్థులు, పరిశోధకులు ఈ కేంద్రాన్ని పెద్ద సంఖ్యలో సందర్శించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ మ్యూజియంలో జైన తత్వశాస్త్రం, తీర్థంకరుల జీవితాలు, ప్రాచీన తాళపత్ర గ్రంథాలు, ఆలయ నమూనాలు, చారిత్రక కళాఖండాలతో కూడిన ఏడు గ్యాలరీలు ఉన్నాయి. సంప్రదాయ ప్రదర్శనలతో పాటు ఆధునిక డిజిటల్, ఆడియో-విజువల్ టెక్నాలజీని మేళవించి సందర్శకులకు ఒక ప్రత్యేకమైన అనుభూతిని అందిస్తున్నారు.

**'వికాస్ భీ, విరాసత్ భీ'కి ఇది నిదర్శనమన్న గుజరాత్ ప్రభుత్వం**

ఈ కార్యక్రమంలో పాల్గొన్న గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్, ఈ మ్యూజియం సాంస్కృతిక పరిరక్షణ కేంద్రంగా నిలుస్తుందని అన్నారు. డిప్యూటీ సీఎం హర్ష్ సంఘ్వీ మాట్లాడుతూ.. 'వికాస్ భీ, విరాసత్ భీ' (అభివృద్ధి, వారసత్వం రెండూ) అనే ప్రభుత్వ దార్శనికతకు ఈ మ్యూజియం నిదర్శనమని, ప్రధాని చేతుల మీదుగా ఇది ప్రారంభం కావడం జైన సమాజానికి గర్వకారణమని తెలిపారు.

# కేంద్ర ఉద్యోగులకు శుభవార్త..

అమల్లోకి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ విషయాన్ని కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి పార్లమెంటులో అధికారికంగా ధృవీకరించారు. 2025 నవంబర్ 3న 8వ వేతన సంఘాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన ఒక లిఖితపూర్వక సమాధానంలో తెలిపారు. జీతాలు, అలవెన్సులు, పెన్షన్ నిర్మాణం వంటి పలు అంశాలపై ఈ కమిషన్ సమీక్షించి, 18 నెలల్లోగా ప్రభుత్వానికి తన నివేదికను సమర్పిస్తుందని వివరించారు. నివేదిక రావడానికి 2027 మధ్యకాలం పట్టే అవకాశం ఉన్నప్పటికీ, గత సంప్రదాయం ప్రకారం 2026 జనవరి 1 నుంచే బకాయిలతో సహా కొత్త జీతాలను వర్తింపజేయవచ్చని అధికారులు సూచిస్తున్నారు.

**ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్‌దే కీలక పాత్ర**

ఈ వేతన సవరణలో 'ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్' అత్యంత కీలకం కానుంది. ఉద్యోగులందరి మూల వేతనాన్ని (ధీఖుంఅష ౹ఖుఎ) ఒకేసారి పెంచడానికి ఈ గుణకాన్నే ఉపయోగిస్తారు. 7వ వేతన సంఘం 2.57 ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్‌ను సిఫార్సు చేయగా, దానిని ప్రభుత్వం ఆమోదించింది. దీంతో అప్పుడు కనీస మూల వేతనం రూ. 7,000 నుంచి రూ. 18,000కు పెరిగింది. గరిష్ఠ వేతనం రూ. 2.5 లక్షలకు చేరింది. ఒకవేళ 8వ వేతన సంఘం కూడా ఇదే 2.57 ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్‌ను కొనసాగిస్తే, ప్రస్తుతం రూ. 18,000గా ఉన్న కనీస మూల వేతనం సుమారు రూ. 46,000కు పెరిగే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. అయితే, ఉద్యోగుల ఆకాంక్షలు, ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి మధ్య సమతుల్యం సాధించాల్సి ఉంటుందని ఓ సీనియర్ అధికారి పేర్కొన్నారు. ప్రభుత్వం సాధారణంగా ప్రతి 10 సంవత్సరాలకు ఒకసారి వేతన సంఘాన్ని ఏర్పాటు చేస్తుంది. 7వ వేతన సంఘం గడువు 2025 డిసెంబర్ 31తో ముగియడంతో ఈ కొత్త కమిషన్‌ను నియమించారు. మూల వేతనంతో పాటు ఇతర అలవెన్సులు, ప్రస్తుతం 3 శాతంగా ఉన్న వార్షిక ఇంక్రిమెంట్లు, పెన్షన్ విధానంపైనా ఈ కమిషన్ తన సిఫార్సులను అందించనుంది. కమిషన్ నివేదిక, ప్రభుత్వ ఆమోదం తర్వాతే జీతాలు ఎంతమేర పెరుగుతాయనే దానిపై పూర్తి స్పష్టత రానుంది.

# డివిజన్‌లో నీటి సమస్యలు తీర్చాలని వినతి

**శేరిలింగంపల్లి, సిటీజన్ టైమ్స్, మర్చి 31**

శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని అంజయ్య నగర్ డివిజన్ పరిధిలో అంజయ్య నగర్, రాజీవ్ నగర్ మరియు సిద్ధిక్ నగర్ కాలనీలలో నెలకొన్న తీవ్ర మంచినీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని అంజయ్య నగర్ డివిజన్ నాయకులు ఆంజనేయులు సాగర్ డిమాండ్ చేస్తూ... కాలనీ వాసులతో కలిసి ఎవీఔొూదీ డీజీఎం నరేందర్ రెడ్డి మరియు మేనేజర్ విక్రమ్ రెడ్డిలను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆంజనేయులు సాగర్ మాట్లాడుతూ.. వేసవి కాలం కావడంతో కాలనీల్లో నీటి ఎద్దడి తీవ్రంగా ఉందన్నారు. సరిపడా నీటి సరఫరా లేక ప్రజలు, ముఖ్యంగా మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. నీటి సరఫరాను క్రమబద్ధీకరించడంతో పాటు, ప్రెజర్ తక్కువగా ఉన్న ప్రాంతాల్లో బూస్టర్ మోటార్లను ఏర్పాటు చేసి ప్రజలకు ఊరట కలిగించాలని కోరారు. దీనిపై డీజీఎం నరేందర్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ.. క్షేత్రస్థాయిలో సమస్యను పరిశీలించి, యుద్ధ ప్రాతిపదికన పరిష్కార



చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రమేష్, శివ గౌడ్, పీ. లక్ష్మయ్య సాగర్, యం. లక్ష్మయ్య సాగర్, చంద్రమౌళి, భీమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మొదటి పేజీ తరువాయి

# బంకర్ బస్టర్లతో.. ఇరాన్‌లోని ఇస్ఫహాన్‌పై విరుచుకుపడిన అమెరికా

ఇక్కడ భారీఎత్తున దాడులు జరగడం ప్రాధాన్యం సంతరించుకుంది.

**రీపర్ డ్రోన్‌ను కూల్చేశాం: ఐఆర్‌జీసీ**

ఉద్రిక్తతల నేపథ్యంలో.. అమెరికా తయారుచేసిన మీు-9 రీపర్ డ్రోన్‌ను ఇరాన్ వైమానిక రక్షణ వ్యవస్థలు కూల్చివేసినట్లు తెలుస్తోంది. ఐఆర్‌జీసీ అధికార వర్గాలను ఉటంకిస్తూ మీడియా కథనాలు ఈ విషయాన్ని వెల్లడించాయి. ఇస్ఫహాన్ ప్రాంతంలో ఎగురుతున్న మీు-9 రీపర్ డ్రోన్‌ను ధ్వంసం చేశామని ఐఆర్‌జీసీ వర్గాలు పేర్కొన్నాయి.

# శబరిమల గోల్డ్ స్కాంపై మోదీ మాట్లాడరేం?

ఆరోపించారు. అందువల్లే కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో ఎల్‌డీఎఫ్ విజయం సాధించాలని ప్రధాని కోరుకుంటున్నారని అన్నారు. ఇతరచోట్ల మతం, దేవుడి గురించి మాట్లాడే మోదీ కేరళలో మాత్రం ఆ విషయాలను ప్రస్తావించరన్నారు. శబరిమల ఆలయంలో జరిగిన బంగారు తాపడాల స్కాం గురించి ఇప్పటివరకు ఆయన ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. బంగారు తాపడాలు మాయమవడం వెనక సీపీఐ నేతల హస్తం ఉన్నందువల్లే ఈ విషయంలో భాజపా మౌనంగా ఉందని రాహుల్ అన్నారు. సీపీఐ భాజపాతో జత కట్టడం ఆ పార్టీలోని కొందరు సీనియర్ నేతలకు నచ్చలేదని.. అందువల్లే వారు యూడీఎఫ్ మద్దతుతో స్వతంత్రులుగా ఎన్నికల్లో పోటీ చేస్తున్నారని రాహుల్ ఆరోపించారు.

**స్మార్ట్ సిటీ మిషన్ ఓ అసంపూర్ణ పథకం**

మోదీ ప్రభుత్వం తీసుకువచ్చిన స్మార్ట్ సిటీ మిషన్ వల్ల ప్రజలకు ఎటువంటి ప్రయోజనం లేదని రాహుల్ అన్నారు. ఈ పథకం గురించి మోదీ ఎప్పుడూ గొప్పలు చెబుతుంటారని.. కానీ క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితులు భిన్నంగా ఉన్నాయన్నారు. స్మార్ట్ సిటీలుగా కేంద్రం ఎంపిక చేసిన ఏ ఒక్క నగరాన్ని పూర్తిగా అభివృద్ధి చేయలేదని విమర్శించారు. అక్కడి ప్రజలు కలుషిత నీరు, నిర్మాణ సమయంలోనే కుప్పకూలుతున్న బ్రిడ్జిలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. పౌరులకు ప్రాథమిక గౌరవం, స్వచ్ఛమైన నీరు, గాలి, భద్రతను అందించడంలో ఆ నగరాలు విఫలమవుతుండడంతో అది ఓ అసంపూర్ణ పథకంగా మిగిలిపోయిందన్నారు.

# కార్యకర్త కుటుంబానికి మంత్రి లోకేశ్ అండ...

ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఎలాంటి పరిస్థితుల్లోనూ అధైర్యపడవద్దని, పార్టీ వారికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కర్నూలు జిల్లా, మునగాలపాడు గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త ఎమ్. అర్జున్ గతేడాది నన్నూరు సమీపంలో జరిగిన ఓ దురదృష్టకర ఘటనలో విద్యుత్ షాక్‌కు గురై మరణించాడు. అప్పటి నుంచి ఆ కుటుంబం తీవ్ర ఆవేదనలో ఉంది. ఈ విషయం తెలుసుకున్న మంత్రి లోకేశ్, వారిని పరామర్శించి ధైర్యం చెప్పాలని నిర్ణయించుకున్నారు. ఈ సందర్భంగా అర్జున్ సోదరి కోమలి చదువుల గురించి మంత్రి లోకేశ్ ఆరా తీశారు. ఆమె విద్యాభ్యాసానికి ఎలాంటి ఆటంకం కలగకుండా చూసుకుంటానని హామీ ఇచ్చారు. "మీ కుటుంబ బాధ్యత ఇకపై నాది. జీవితాంతం మీకు అండగా ఉంటాను. ఏ అవసరం వచ్చినా సంకోచించవద్దు" అని మంత్రి వారికి హామీ ఇచ్చారు. లోకేశ్ మాటలతో ఆ కుటుంబ సభ్యులు భావోద్వేగానికి గురయ్యారు. తమ కుటుంబానికి కష్టకాలంలో అండగా నిలిచి, భవిష్యత్తుపై భరోసా కల్పించిన మంత్రి నారా లోకేశ్‌కు అర్జున్ కుటుంబ సభ్యులు చేతులు జోడించి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలను సొంత కుటుంబ సభ్యుల్లా చూసుకుంటున్నారని వారు ఆనందం వ్యక్తం చేశారు.

# పవన్ కల్యాణ్ శాఖకు జాతీయ స్థాయిలో అవార్డుల పంట..

దేశంలోనే ప్రథమస్థానంలో నిలిచింది. మరో విభాగంలో ద్వితీయ స్థానం, ఇంకో రెండు విభాగాల్లో తృతీయ స్థానం దక్కించుకుని మొత్తం ఐదు అవార్డులను కైవసం చేసుకుంది. గ్రామ పంచాయతీలను స్వయం సమృద్ధిగా తీర్చిదిద్దడం, ప్రణాళికాబద్ధమైన అభివృద్ధిని ప్రోత్సహించే రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్‌లో ఏపీ పనితీరు విశేషంగా మెరుగుపడింది. గత ప్రభుత్వ హయాంలో ఇదే విభాగంలో 24వ స్థానంలో ఉన్న రాష్ట్రం, ఇప్పుడు దేశంలోనే మొదటి స్థానంలో నిలవడం గమనార్హం. అలాగే, తక్కువ ఖర్చుతో వర్షపు నీటిని నిల్వ చేసే పద్ధతులను ప్రోత్సహించే 'జల్ సంచయ్ - జన్ భాగీదారీ' కార్యక్రమంలోనూ ఏపీ అగ్రస్థానాన్ని కైవసం చేసుకుంది.

డిప్యూటీ సీఎంగా బాధ్యతలు స్వీకరించిన పవన్ కల్యాణ్ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, అటవీ, పర్యావరణం, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖలను పర్యవేక్షిస్తున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పన, తాగునీటి సౌకర్యాలపై ఆయన ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగానే 'పల్లెపండుగ 1.0', 'పల్లెపండుగ 2.0' వంటి కార్యక్రమాలను ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా రికార్డు స్థాయిలో గ్రామసభలు నిర్వహించి, ప్రజల నుంచి నేరుగా వినతులు స్వీకరించారు. గ్రామసభలలో వచ్చిన విజ్ఞప్తుల ఆధారంగా 'పల్లెవెలుగు' కార్యక్రమాన్ని చేపట్టి గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలోనే శాఖ పనితీరు గణనీయంగా మెరుగుపడి, జాతీయ స్థాయిలో ఈ పురస్కారాలు దక్కడం విశేషం.

# నేటి నుంచి శబలా భోజనాల సంబరాలు

– ఏప్రిల్ 1 నుండి 5 తేది వరకూ నిర్వహించె

శబల భోజనాలనం జయప్రదం చేయండి

– మిల్లెట్స్ రాంబాబు.





**విశాఖపట్నం, సిటిజన్ టైమ్స్, మార్చి 31:**

శబల భోజనాలను జయప్రదం చేయండి అని మిల్లెట్స్ రాంబాబు పిలుపునిచ్చారు. మంగళవారం మధ్యాహ్నం విశాఖపట్నం లోని సింహాచలం కొత్త గోశాల వద్ద శబల భోజనాల పండుగ గురించి సేవ్ సంస్థ నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సేవ్ సంస్థ ఆధ్వర్యంలో ఐదు రోజులు పాటు ఉచితంగా నిర్వహించె శబల భోజనాల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఇందుకు గాను అన్ని ఏర్పాట్లు పూర్తి చేసాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సేవ్ సంస్థ కో ఆర్డినేటర్ సురేంద్రనాద్ మాట్లాడుతూ ఈ శబల భోజనాలు పండుగను జయప్రదం చేయాలని కోరారు. వేలాది మంది ఈ భోజనాలు పండుగను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎపి నర్సరీస్ అసోసియేషన్ అధ్యక్షులు ఆకుల చలపతి రావు, తులసి నేచురల్స్ సత్యనారాయణ, ఉత్తర ఆంధ్ర జర్నలిస్ట్ ఫ్రంట్ అధ్యక్షులు వర్మ, ప్రకృతి వ్యవసాయదారుల సంఘం అధ్యక్షులు వర్మ, మేంగొ మేన్ అప్పాజీ, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల సమస్యలు ప్రభుత్వమే పరిష్కరించాలి



**గన్నవరం :( సిటిజన్ టైమ్స్ ):మార్చి 31:**

సమ్మె కాలపు ఒప్పందాలను అమలు చేయాలని, రాజకీయ బెదిరింపులు, అధికారుల వత్తిడి అపాలని డిమాండ్ చేస్తూ అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ గన్నవరం ప్రాజెక్ట్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం గన్నవరం ఐసిడిఎస్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న సి ఐ టి యు జిల్లా అధ్యక్షులు కళ్ళం వెంకటేశ్వర రావు మాట్లాడుతూ, అంగన్వాడీలు గొంతెమ్మ కోర్కెలు కోరడం లేదని, గతంలో సమ్మె సందర్భంగా ప్రభుత్వం మినిట్స్ ద్వారా లిఖితపూర్వకంగా ఇచ్చిన ఒప్పందాలను అమలు చేయాలని కోరుతున్నారని, అవి అమలు చేయడానికి సమ్మె సందర్భంగా ఒప్పందం చేసుకున్న సంఘాల నాయకులతో చర్చలు జరిపి పరిష్కరించాల్సిన ప్రభుత్వం అంగన్వాడీలను బెదిరింపులకు గురిచేస్తున్నారని విమర్శించారు. బెదిరింపులకు ఉద్యమాలు ఆగవని, బెదిరింపుల వల్ల ఉద్యమాలు పెరుగుతాయనేది ప్రభుత్వం గ్రహించాలని అన్నారు. ఇది చాలదన్నట్లు కొన్ని చోట్ల కొందరు అధికారులు అత్యుత్సాహం ప్రదర్శిస్తూ 'నా ప్రాజెక్టులో ధర్నాలు ఉండకూడదు', 'అరుపులు, నినాదాలు అసలే ఉండకూడదు' అని అంగన్వాడీ ప్రాజెక్టు నాయకులను బెదిరించే ధోరణి మారాలని, మార్చుకోకపోతే పోరాటం ద్వారా సమాధానం చెప్పవలసి వస్తుందని హెచ్చరించారు. ప్రభుత్వం ఇప్పటికైనా సానుకూలంగా ఒప్పందం చేసుకున్న సంఘాలతో సానుకూల వాతావరణంలో చర్చలు జరిపి సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని ఆయన కోరారు. అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే నిరవధిక సమ్మెకు వెళ్లవలసి వస్తుందని, దీనికి ప్రభుత్వానిదే బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ బెజవాడ తాతబ్బాయి, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ గన్నవరం ప్రాజెక్ట్ నాయకులు ఎ. కనకదుర్గ, రమాదేవి, ఎం. సత్యవతి, ఎం.రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన గంటా

**ఎండాడ, సిటిజన్ టైమ్స్,మార్చి 31**

గొల్లల ఎండాడ ప్రాథమిక పాఠశాలను భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. తరగతి గదుల్లో చిన్నారులతో మాట్లాడారు. విద్యార్థుల ఆటపాటలను మురిపెంగా చూశారు. వాటిని ప్రదర్శించిన పిల్లలను అభినందించారు. మధ్యాహ్న భోజనాన్ని చిన్నారులకు ఆయన స్వయంగా వడ్డించడమే కాకుండా తరగతి గదిలో వారితో పాటు కలిసి భోజనం చేశారు. సౌకర్యాలు, బోధన విధానం, మధ్యాహ్న భోజన నాణ్యత గురించి అడిగి తీసుకున్నారు. పాఠశాలలోకి వెళ్లడానికి ప్రధాన గేటు వద్ద నిర్మాణంలో ఉన్న కల్వర్టు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. పాఠశాల ప్రాంగణంలో ఉన్న బోరు పనిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. చిన్నారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని పాఠశాల సిబ్బందికి సూచించారు. అడ్మిషన్ల విషయంలో ఎండాడ పాఠశాలతో నెలకొన్న సమస్య పరిష్కారానికి జిల్లా విద్యాశాఖాధికారితో



మాట్లాడతానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ అయ్యప్ప నాయుడు, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు,



చెట్టుపల్లి సన్యాసిరావు, లొడగల అప్పారావు, సారిపల్లి శ్రీనివాస్, చెట్టుపల్లి గోపీ, మాధు వంశీ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన ప్రాంతాలకు మెరుగైన బస్సు సౌకర్యాలు కల్పించాలి

– బీజేపీ నేత దుక్కేరి ప్రభాకరరావు



**సిటిజన్ టైమ్స్ పాడేరు మార్చి 31**

ఆదివాసీ గిరిజన ప్రాంతాల్లోని మారుమూల గ్రామాలకు మెరుగైన బస్సు సౌకర్యాలు కల్పించాలని బీజేపీ నేత దుక్కేరి ప్రభాకరరావు విజయనగరం జోనల్ ఎపీఎస్ఆర్టీసీ చైర్మన్ దొన్ను దొరను కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ప్రభాకరరావు మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సీఎం నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల హామీలను అమలు చేస్తూ అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు నియోజకవర్గానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు దొన్ను దొరను ఎపీఎస్ఆర్టీసీ చైర్మన్‌గా నియమించడంపై గిరిజనులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఇందుకు ముఖ్యమంత్రికి గిరిజన ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారని అన్నారు. గిరిజన ప్రాంతాల్లో ఇప్పటికీ అనేక మారుమూల గ్రామాలకు సరైన రవాణా సౌకర్యాలు లేవని, ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, చిన్నారులు, ఉద్యోగులు అత్యవసర అవసరాల కోసం పట్టణాలకు వెళ్లి తిరిగి గ్రామాలకు చేరుకోవడంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రైవేట్ వాహనాలు కూడా చేరని గ్రామాలను గుర్తించి అక్కడికి ఎపీఎస్ఆర్టీసీ బస్సు సౌకర్యాలు విస్తరించాలని కోరారు. అలాగే కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం ఎంతో ఉపయోగకరంగా మారిందని, దీనివల్ల గృహిణులు తమ రోజువారీ అవసరాల కోసం సులభంగా ప్రయాణిస్తూ ఖర్చును ఆదా చేసుకుంటున్నారని తెలిపారు. ఆ పొదుపు కుటుంబ అవసరాలకు ఉపయోగపడుతూ జీవన ప్రమాణాలు మెరుగుపడుతున్నాయని మహిళలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. ఈ విషయంపై స్పందించిన దొన్ను దొర, గిరిజన మారుమూల గ్రామాల్లో ఎక్కడైనా ప్రజలు రవాణా సమస్యలను ఎదుర్కొంటే అక్కడ బస్సు సౌకర్యం కల్పించేందుకు ఎలాంటి రాజీ పడబోమని హామీ ఇచ్చారు. ప్రజలకు మెరుగైన రవాణా సదుపాయాలు అందించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# క్రైస్తవులకు మౌలిక సదుపాయలు ప్రారంభం...





**సఖినేటిపల్లి సిటిజన్ టైమ్స్, మార్చి 31**

డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, సఖినేటిపల్లి మండలం సఖినేటిపల్లి బాడీ రేవులో 10 లక్షల రూ.లతో సర్పంచ్ గొల్లమందల చిట్టిబాబు క్రైస్తవ మౌలిక సదుపాయాలు కలుగ చేసీ బాప్తిస్మ ప్రాంగణంను నిర్మించినారు. ముఖ్య అతిథిగా రాజోలు రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ చేతుల మీదుగా క్రైస్తవ ప్రాంగణం ను ప్రారంభోత్సవం చేశారు. ఎమ్మెల్యే దేవ మాట్లాడుచూ ఇక్కడ బాప్తిసం పొందే వారికి గోదావరి స్నానం తో పరిశుద్ధత పొందుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడిద పీటర్, ఎంపీపీ మల్లిబాబు, సరేళ్ళ విజయ్ ప్రసాద్, రావి ధర్మరాజు, సేవకులు, తదితరులు పాల్గొన్నారు.

# యువతకు స్వయం ఉపాధి దిశగా బలమైన అడుగు

## చిన్న పరిశ్రమలకు రూ.3 లక్షల రుణ సదుపాయం, ప్రభుత్వ ప్రోత్సాహం

**సిటిజన్ టైమ్స్ విశాఖసిటీ : మార్చి 31**

స్వయం ఉపాధి ద్వారా ఆర్థిక స్వావలంబన సాధించాలనుకునే నిరుద్యోగ యువతకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు ప్రోత్సాహక పథకాలతో చేయూతనిస్తున్నాయని నిపుణులు తెలిపారు. అక్కయ్యపాలెం ఐటీఐ కళాశాల సమావేశ మందిరంలో కల్లా జగపతి అధ్యక్షతన నిర్వహించిన ఎంఎస్ఎంఈ అవగాహన సదస్సులో ఈ విషయాలు వెల్లడయ్యాయి. సదస్సులో ప్రసంగించిన వక్తలు మాట్లాడుతూ, ప్రస్తుతం యువత ఉద్యోగాల కోసం మాత్రమే కాకుండా పారిశ్రామిక రంగంలోకి అడుగుపెట్టి స్వయం ఉపాధిని సృష్టించుకోవాలని సూచించారు. చిన్నతరహా పరిశ్రమలు దేశ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్నాయని, వీటి ద్వారా స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని వివరించారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న 'జెడ్' సర్టిఫికేషన్‌ను ఉచితంగా పొందడం ద్వారా ఉత్పత్తుల నాణ్యతను పెంచుకోవచ్చని తెలిపారు. పర్యావరణానికి హాని కలగకుండా ఉత్పత్తి చేసే విధానాలను అనుసరించడం ద్వారా మార్కెట్లో మంచి గుర్తింపు పొందవచ్చని చెప్పారు. అలాగే పారిశ్రామికవేత్తలుగా ఎదగాలనుకునే యువతకు రూ.3 లక్షల వరకు రుణ సదుపాయం కల్పించడంతో పాటు, వడ్డీ రాయితీలు, శిక్షణా కార్యక్రమాలు వంటి సదుపాయాలు




అందిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుంటే స్వయం ఉపాధి మాత్రమే కాకుండా మరికొంతమందికి ఉపాధి కల్పించే స్థాయికి చేరుకోవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏజెడ్ క్వాలిటీ డెవలప్‌మెంట్ కంపెనీ కోఆర్డినేటర్ సారగడం సాగర్, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఎస్. సాగర్, ఎంఎస్ఎంఈ సిబ్బంది కిషోర్, మోహన్, కార్పెంటర్ సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు కన్నప్రసాద్, విశాఖ ప్రింటింగ్ ప్రెస్ అసోసియేషన్ ప్రతినిధులు, చిన్న పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో గ్రామాలకు మహర్దశ....





**లింగపాలెం (సిటిజన్ టైమ్స్ ) మార్చి 31**

పల్లె ప్రగతికి బాటలు – గ్రామాలు పురోగతి... 1 కోటి 10 లక్షల వ్యయంతో బీటి రోడ్ల అభివృద్ధి...ఎమ్మెల్యే రోషన్ కుమార్ సహకారంతో భోగోలు నుండి నరసన్నపాలెం వరకు తారు రోడ్డు నిర్మాణం... 30 సంవత్సరాలకు పైగా ఉన్న బాధరాల రోడ్డు నిర్మాణం అనేది ఒక చరిత్ర.... ప్రయాణికులకు ఒక వరం...2 కోట్ల వ్యయంతో ఆసన్నగూడెం నుండి బాధరాల వరకు సిమెంట్ రోడ్డు నిర్మాణం... లింగపాలెం నుండి తువ్వచిలక రాయుడుపాలెం వయా కొణిజర్ల మీదుగా ధర్మాజీగూడెం వరకు తారు రోడ్డు నిర్మాణం..... 3 కోట్ల 50 లక్షల రూపాయల నాబార్డ్ నిధులతో తారు రోడ్డు నిర్మాణం.. లింగపాలెం నుండి కొత్తపల్లి మీదుగా రంగాపురం వరకు తారు రోడ్డు నిర్మాణం... భోగోలు గట్టు దగ్గర నుండి కలరాయనగూడెం వయా అయ్యప్పరాజుగూడెం వరకు తారు రోడ్డు నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్... లింగపాలెం మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు గరిమళ్ళ చలపతిరావు౹4 కార్యక్రమంలో వెల్లడి...

# వైసిపి కార్యకర్తకు వాసుపల్లి ఆర్థిక సహాయం

## ఇంటికి వెళ్లి పరామర్శ ? 5000/– ల అందజేత



**విశాఖపట్నం, సిటిజన్ టైమ్స్, మార్చి 31:**

అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న 31 వ వార్డు డాబాగార్డెన్ లో నివసిస్తున్న సీనియర్ వైసీపీ కార్యకర్త బాణాల కృష్ణ ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించారు దక్షిణ నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్. గత కొంతకాలంగా ఆయన అనారోగ్యంతో బాధపడుతూ ఉండటం, ఈ కారణంగా కంటి చూపు మందగించడంతో, అతను పరిస్థితిని అవార్డు ప్రెసిడెంట్ బాపు ఆనంద్ వాసుపల్లి గణేష్ కుమార్ దృష్టికి తీసుకురావడం జరిగింది. స్పందించిన గణేష్ కుమార్ సీనియర్ పార్టీ కార్యకర్త బాణాల కృష్ణ ఇంటికి వెళ్లి అతనిని పరామర్శించారు. వైద్య ఖర్చుల నిమిత్తం అతనికి ఐదువేల రూపాయల ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాణాల కృష్ణ కుటుంబానికి తాను అండగా ఉంటానని తెలిపారు. తక్షణ వైద్య ఖర్చులు నిమిత్తం ఐదువేల రూపాయలను అందించడం జరిగిందని, భవిష్యత్తులో అతనికి తన పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు. పార్టీ పటిష్టతకు, బలోపేతానికి కష్టపడి పనిచేసిన పరిస్థితి కార్యకర్తను పార్టీ గౌరవిస్తుందని, పార్టీలో వారికి సముచిత స్థానం కల్పిస్తుందని చెప్పారు. ఈ సందర్భంగా ప్రతి కార్యకర్తకు తాను భరోసా ఇస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 31వ వార్డు ప్రెసిడెంట్ దొడ్డి బాపు ఆనంద్, జిల్లా స్టూడెంట్ వింగ్ జనరల్ సెక్రటరీ పిలక మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లిలోని కొత్తగూడ శ్మశాన వాటిక వద్ద ఉద్రిక్తత

**శ్మశాన వాటిక తొలగింపును అడ్డుకుంటున్న స్థానికులు**

**హైడ్రా, పోలీసులతో వాగ్వాదం**

**శేరిలింగంపల్లి,కొండాపూర్, సిటిజన్ టైమ్స్, మార్చి 31**

శేరిలింగంపల్లి నియోజకవర్గం కొండాపూర్ లోని కొత్తగూడ ప్రాంతంలో రోడ్డు విస్తరణ పనులు ఆందోళన కి దారితీసింది. పూర్వికుల జ్ఞాపకాలను ఎలా చెరిపేస్తారంటూ కొత్తగూడ గ్రామస్థులు హిందూ శ్మశాన వాటికి వద్ద ఆందోళనకు దిగారు. రోడ్డు విస్తరణలో భాగంగా శ్మశాన వాటిక తొలగింపు కోసం జీహెచ్ఎంసీ, హైడ్రా బృందాలు పోలీస్ బందోబస్తు తో కూల్చివేతకు రంగం సిద్ధం చేసుకుంది. సమాచారం అందుకున్న గ్రామస్థులు శ్మశాన వాటిక వద్దకు చేసుకుని పూర్వికుల జ్ఞాపకాలను ఎలా తొలగిస్తారంటూ ఆందోళనకు దిగారు. శ్మశాన వాటికను తలగించవద్దంటూ వేడుకుంటున్నారు. డిప్యూటీ కమిషనర్ బాలకృష్ణ చర్చలు అనంతరం గోడను తొలగించి ప్రత్యామ్నాయంగా మరో స్థలం కేటాయిస్తామని హామీ ఇచ్చారు.

# ఉచిత విద్యకు 16 మంది విద్యార్థుల ఎంపిక.... ఏంఈఓ.



**సఖినేటిపల్లి సిటిజన్ టైమ్స్, మార్చి 31**

డా బి ఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా, సఖినేటిపల్లి మండలంలో ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత విద్యను అందించే ఆర్టీఈ చట్టం ప్రకారం 2026-27 విద్యా సంవ త్సరానికి 16 మంది విద్యార్థులు ఎంపికైనట్లు ఎంఈవోలు డి కిషోర్ కుమార్, యం వేంకటేశ్వరరావులు ఓ ప్రకటనలో తెలిపారు. ఎంపి కైన విద్యార్థుల వివరాలను సంబంధిత ప్రైవేటు పాఠశాలలకు పంపించామని, విద్యార్థుల తల్లితండ్రులకు ఫోన్ల ద్వారా సమాచారం అందించినట్లు పేర్కొన్నారు. అర్హతకు సంబంధించిన ధ్రువపత్రాలతో విద్యార్థులు తాము ఎంపికైన పాఠశాలలకు వెళ్లి ప్రవేశం పొందాలని తెలిపారు.

# నియోజకవర్గ అభివృద్ధిపై ఎమ్మెల్యే కీలక భేటీ

*హైదరాబాద్‌కు చెందిన సైంటిఫిక్ బృందంతో నియోజకవర్గ అభివృద్ధిపై చర్చలు.*

*గన్నవరాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే లక్ష్యం: ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు.*

*ఆధునిక సాంకేతికతతో ప్రజా సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేలా ప్రణాళికలు.*



**గన్నవరం:( సిటిజన్ టైమ్స్ ): మార్చి:31**

గన్నవరం నియోజకవర్గాన్ని ఒక ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా సైంటిఫిక్ బృందం తో ప్రణాళికలను రూపొందిస్తున్నట్లు ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. నియోజకవర్గ సామాజిక, ఆర్థిక అభివృద్ధికి సంబంధించిన వివిధ ప్రణాళికలపై ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావును హైదరాబాద్ నుండి వచ్చిన సైంటిఫిక్ బృందం విజయవాడలోని కార్యాలయంలో ఎమ్మెల్యే యార్లగడ్డ ను మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి సదుపాయాలు, వీధి దీపాలు వంటి మౌలిక వసతుల పరిస్థితిపై సమగ్రంగా చర్చించారు. గ్రామాలు, పట్టణ ప్రాంతాలలో ఎదురవుతున్న సమస్యలను వివరంగా పరిశీలించి, వాటికి శాశ్వత పరిష్కార మార్గాలపై సైంటిఫిక్ బృందం సూచనలు అందించింది. ఆధునిక సాంకేతికతను ఉపయోగించి,మౌలిక వసతులను మెరుగుపరచడం ద్వారా ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించాలనే దిశగా చర్చలు జరిగాయి. ప్రత్యేకంగా బ్రహ్మ లింగం చెరువు అభివృద్ధిపై విస్తృతంగా చర్చించారు. ఈ చెరువును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడం, ఎకో రిసార్ట్ ఏర్పాటు, నేచర్ టూరిజం ప్రోత్సాహం, సోలార్ ఎనర్జీ వినియోగం ద్వారా స్వయం సమృద్ధిగా మార్చే అంశాలపై బృందం ప్రణాళికలు వివరించింది. స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరిగేలా, పర్యావరణానికి అనుకూలంగా అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. అలాగే నియోజకవర్గంలో అమలు చేయగలిగే ఇతర అభివృద్ధి ప్రాజెక్టులను కూడా గుర్తించి, వాటిని దశల వారీగా అమలు చేస్తామని తెలిపారు. మొదటి దశలో అత్యవసర ప్రాజెక్టులను ఎంపిక చేసి రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించనున్నట్లు, తదుపరి రెండో, మూడో దశల్లో మిగిలిన ప్రణాళికలను కూడా గుర్తించి అమలు చేస్తామని యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. గన్నవరం నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దే దిశగా ప్రతి అవకాశాన్ని వినియోగించుకుంటామని, సైంటిఫిక్ బృందంతో ప్రణాళికలు రూపొందించి అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

# ఏప్రిల్ 15న కాలువల నీటి సరఫరా నిలుపుదల

## వెంటనే క్లోజర్ ఆపరేషన్ రిపేర్ పనులు ప్రారంభించాలి -కలెక్టర్ మహేష్ కుమార్








**అమలాపురం సిటిజన్ టైమ్స్ మార్చి 31**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వ్యాప్తంగా పంట కాలువలలో నీటి సరఫరాను ఏప్రిల్ 15వ తేదీ నాటికి నిలుపుదల చేసి క్లోజర్, ఆపరేషన్ అండ్ నిర్వహణ రిపేరు పనులను ప్రారంభించ నున్నట్లు జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ వెల్లడించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా సాగునీటి సలహా మండలి సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వ హించారు. రైతుల ప్రయో జనాలను దృష్టిలో ఉంచుకుని,సాగునీటి విడుదల నిర్వహణపై ఈ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. నీటి విడుదల షెడ్యూల్ గోదావరి నది ఉన్న నీటి నిల్వలను బట్టి ఏ తేదీన కాలువలకు నీటిని విడుదల చేయాలన్న అంశాలపై జలవనరులు గ్రామీణ నీటి సరఫరా వ్యవసాయ శాఖ అధికారుల నిర్ణయాలకు అనుగుణంగా అన్ని విధాల అనువైన క్యాలెండర్‌ను ఖరారు చేయడం జరుగుతుందన్నారు.పంటల ప్రణాళిక , సాగు విస్తీర్ణం నీటి లభ్యత తక్కువగా ఉన్నప్పుడు ఆరుతడి పంటలు తక్కువ నీటితో పండేవివేసుకోవాలని సలహా మండలి రైతులకు సూచించారు.లభ్యతలో ఉన్న నీటితో ఎన్ని లక్షల ఎకరాలకు సాగునీరు అందించవచ్చు అంచనాలు రూపకల్పన చేశారు. త్రాగునీటి అవసరాలకు ప్రాధాన్యతసాగునీటి కంటే ముందుగా త్రాగునీటి అవసరాలకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. వేసవి కాలంలో చెరువులు నింపడానికి అవసరమైన నీటి నిల్వలను ముందుగానే నిర్దేశించుకోవాలన్నారు. జిల్లావ్యాప్తంగా 2,23,087 ఎకరాలు సాగు ఆధారిత ఆయకట్టు ఉందన్నారు. 25 కోట్లతో ఆపరేషన్ మేనేజ్మెంట్ వర్కులు, 125 కోట్లతో ఇతర పనులు, 153 కోట్లతో పుష్కర పనులు నిర్వహించినట్లు తెలిపారు.జల వనరుల శాఖ ఇంజనీర్లు నీటి నిల్వల గణాంకాలను సలహా మండలి సభ్యులకు వివరించారు. నీటి సంఘాల ప్రతినిధులు ప్రసంగిస్తూ లాకులు వద్ద సౌరశక్తి లైటింగ్ ఏర్పాట్లు చేయాలని ఆక్రమణలను తొలగించాలని లస్కర్ల నియమాకాలు సంక్షేమాన్ని చేపట్టాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. ప్రభుత్వాలు ఇచ్చే నిధులు కేవలం తూడు పూడికతేతకు మాత్రమే సరిపోతున్నాయని అదనపు నిధులు సమీకరించి శాశ్వత ప్రాతిపదికన పూడిక తీతను చేపట్టాలని అభ్యర్థించారు. వ్యవసాయ శాఖ అధికారి వెంకటరామారావు మాట్లాడుతూ..రాబోయే వేసవిలో ఎలినో ప్రభావం వల్ల వర్షపాతం తగ్గడం, ఉష్ణో గ్రతలు పెరగడం వంటి పరిస్థితులు ఏర్పడతాయన్న హెచ్చరికల నేపథ్యంలో ఇలాంటి సమయంలో తక్కువ నీటితో, అధిక పోషకాలను ఇచ్చే నవ ధాన్యాల సాగు రైతు లకు ఎంతో మేలు చేస్తుందన్నారు.ఎలినో పరిస్థితుల్లో నవధాన్యాల సాగు ప్రాముఖ్యత సంతరించుకుంటుందన్నారు. ఆ దిశగా జిల్లా యంత్రాంగం సమాయత్తం కావాలని సూచించారు. నవధాన్యాల్లో తొమ్మిది రకాల పంటలు ఉంటాయనీ ఇవి పర్యావరణ మార్పులను తట్టుకోగలవన్నారు. కందులు, పెసలు, శనగలు, మినుములు, అలచందలు, నువ్వులు ఉలవలు సాగు చేయడం వల్ల ఎరువులు వినియోగం తగ్గుతుందన్నారు. ఎలినో వల్ల వర్షాభావ ప రిస్థితులు ఏర్పడినప్పుడు, నవధాన్యాల సాగు రక్షణ కవచంలా పనిచేస్తుందన్నారు. ఈ పంటలకు చాలా తక్కువ అవసరం ఉంటుందన్నారు ఈ పంట లు గాలిలోని నత్రజనిని గ్రహించి భూమిలో నిల్వ చేస్తాయని దీనివల్ల నేల సారవంతంగా మారుతుందన్నారు. ఎలినో వల్ల ఆహార కొరత ఏర్పడే అవకాశం ఉన్నందున, ఈ ధాన్యాలు కుటుంబానికి అవసరమైన ప్రోటీన్లు, విటమిన్లను అందిస్తాయన్నారు. ఎలినో వంటి ప్రకృతి సవాళ్లను ఎదుర్కోవడానికి మన సంప్రదాయ నవ ధాన్యాల సాగు ఒక శాస్త్రీయమైన పరిష్కారం లభిస్తుందన్నారు. ఇది పర్యావరణాన్ని కాపాడటమే కాకుండా రైతుకు భరోసాను ఇస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో శాసన మండలి సభ్యులు కె.సూర్యనారాయణ రావు ప్రాజెక్టు కమిటీ అధ్యక్షులు సునీల్, శ్రీనివాస్ జల వనరుల శాఖ పర్యవేక్షకు ఇంజనీర్ శ్రీనివాస్ ఆర్డబ్ల్యూఎస్ పర్యవేక్షకి ఇంజనీర్ ఏవీఎస్ రాజన్ నీటి సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు పై ముందస్తు సమీక్ష

## కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయండి -జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్



**అమలాపురం సిటిజన్ టైమ్స్ మార్చి 31**

రబీ (దాళ్వా) సీజన్లో ధాన్యం కొనుగోళ్ల సన్నద్ధత చర్యల్లో భాగంగా ముందస్తు కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ నందు రబి (దాళ్వా) సీజన్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు చేపట్టాల్సిన సన్నద్ధత చర్యలు ముందస్తు ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సంబంధిత అధికారులు, కమిటీ సభ్యులతో సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన ఆయన మాట్లాడుతూగత ధాన్యం కొనుగోలులో ఉన్న చిన్న చిన్న ఇబ్బందులను అధిగమించి,రబీ ధాన్యం కొనుగోలులో మంచి లక్ష్మాలు సాధించాలన్నారు ఆరుగాలం శ్రమించిన రైతులకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ద్వారా కనీస గిట్టుబాటు ధర పొందేలా అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. వ్యవసాయ శాఖ ఆధ్వ ర్యంలో పొలం పిలుస్తుంది, కార్యక్రమాలు ద్వారా ధాన్యం కొనుగోళ్లపై గ్రామ స్థాయిలో రైతులందరికీ అవగాహన నదస్సు ద్వారా పూర్తి అవగాహన కల్పించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రస్తుత రబీ సీజన్లో 5,50,000 మెట్రిక్ టన్నులు ధాన్యం దిగుబడి రానున్నదని దీనిలో స్థానిక అవసరాలకు పోను మిగిలిన 3 లక్షల 50 వేలు మెట్రిక్ టన్నులు సివిల్ సప్లై కార్పొరేషన్ కొనుగోలు చేసేలా అంచనాలు రూపొందించామన్నారు. జిల్లావ్యాప్తంగా 180 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ కేంద్రాలకు జిల్లా సహకార అధికారి సిబ్బందిని నియమించాలని తదుపరి పౌరసరఫరాల శాఖ శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు.ప్రతి రైతు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చి అమ్ముకునేలా చూడాలన్నారు.వాట్సప్ గవర్నెన్స్ సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.జిల్లా కలెక్టరేటులో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు కనీస మద్దతు ఏ గ్రేడు ఒక క్వింటాలు రూ. 2,389/-, కామన్ రకానికి రూ 2,369 మద్దతు ధర కల్పించడం జరిగిందని తెలిపారు. నాణ్యతా ప్రమాణాలు లోబడి ధాన్యం బాగా అరబెట్టి ఎఫ్ ఎ క్యూ ప్రమాణాలకు అనుగుణంగా శుద్ధి చేసుకుని రైతు సేవా కేంద్రాలకు తీసుకు వచ్చే విధంగా సంబంధిత శాఖలు అధికారులు రైతుబందరికీ అవగాహన కల్పించాలని సూచించారు. ఎట్టిపరిస్థితుల్లోనూ ఏ రైతు ప్రభుత్వం కల్పించిన కనీస మద్దతు ధర కన్నా తక్కువ రేటుకి అమ్ముకోకూడదని స్పష్టం చేశారు. ప్రతి రైతు సేవా కేంద్రంలో తగినంత సిబ్బందిని నియమించి వారికి పూర్తిస్థాయిలో శిక్షణను అందించాలని, ధాన్యం కొనుగోలు లో ఎటువంటి సమస్యలు రైతులకు ఉత్పన్నం కాకుండా మంచిసేవలు అందించాలని ఆదేశించారు.. రైతు సేవా కేంద్రానికి సంబంధించిన నాణ్యమైన గోనె సంధులు రైస్ మిల్లర్స్ సమకూర్చారన్నారు, హమాలీ లు, రవాణాకు సంబంధించిన వాహనాలు, అందుబాటులో ఉంచుకునేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను అదేశించారు.ధాన్యం కొనుగోలుకు కావలసిన తగినన్ని ఏర్పాట్లు ముందుగానే సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో తూకం యంత్రాలు, తేమ శాతాన్ని కొలిచే పరికరాలు, క్వాలిటీ గన్ని సంచులు తదితర అవసరమైన సామగ్రి సమృద్ధిగా అందుబాటు లో ఉండేలా చూడాలని పేర్కొన్నారు.ధాన్యం నిల్వలు, రవాణా వాహనాలకు జీపిఎస్ సిస్టం ఉండేలా చూడాలని ఆదేశం చారు చెల్లింపులు ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని,ఎక్కడ ఒక చిన్న ఫిర్యాదు రాకుండా ఏర్పాట్లు పక్కాగా ఉండాలని సూచించారు. రైతులకు కొనుగోలు కేంద్రాల్లో పూర్తి సమాచారాన్ని రైతులకు అర్థమయ్యే విధంగా రైతు సేవా కేంద్రాలలో ప్రదర్శించాలన్నారు.ధాన్యం కొనుగోలు ప్రక్రియలో పారదర్శకత ఉండేలా పర్యవేక్షణ చేయాలని రైతు సేవా కేంద్రాలకు వచ్చిన రైతులతో మర్యాదపూ ర్వకంగా మెలిగి,నిర్దేశిత లక్ష్యాలను అధిగమించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల మేనేజర్ పి. శ్రీనివాస్, జిల్లా పౌరసరఫ రాల అధికారి ఏ.ఉదయ భాస్కర్ వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# సకాలంలోనే రైతులకు అందించాము చైర్మన్ వివరణ

## సొసైటీలో సభ్యత్వం కలిగి ఉన్న ఎవరి ఓటును తొలగించలేదు.

**రెడ్డిగూడెం (సిటిజన్ టైమ్స్) మార్చి:31**

ఎన్టీఆర్ జిల్లా, మైలవరం నియోజకవర్గం, రెడ్డిగూడెం మండలంలో ఉన్నటువంటి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్ ఉయ్యూరు. సుబ్బారెడ్డి మాట్లాడుతూ సొసైటీలో సుమారుగా ఎంతమంది రైతులు బ్యాంకు రుణాలు తీసుకున్నారు తెలిపారు. అదేవిధంగా వాళ్లందరికీ సకాలంలోనే ఎరువులు ఇచ్చామని అన్నారు. పంటలు మొక్కజొన్న, వరి, క్రాసింగ్ వరి, మిర్చి, పొగాకు మొదలైన పంటలు రైతులు పండిస్తున్నారు అని పేర్కొన్నారు. రైతులకు పంటలకు అవసరమైన రుణాలు సకాలంలోనే అందిస్తున్నామని, మరలా వాటిని రికవరీ చేస్తున్నామని చైర్మన్ తెలిపారు. సొసైటీ లో ఎంతమంది సిబ్బంది ఉన్నారో, తెలపడం జరిగింది. రెడ్డిగూడెం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ఉన్నటువంటి రైతుల ఓటులను తొలగించలేదని, ఎవరైతే కార్యకలాపాలకు దూరంగా ఉంటున్నారు వారికి మాత్రమే నోటీసులు పంపిస్తున్నామని చైర్మన్ తెలపడం జరిగింది. సభ్యత్వం కలిగిన రైతులను తొలగించారంటూ వైసీపీ దుష్ప్రచారం చేస్తుందని మండిపడ్డారు. అటువంటి వారిపై ప్రభుత్వం గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రైతులకు సకాలంలో ఎరువులు అందించామని, రైతులకు పంటలకు సంబంధించి పరిమితి మించకుండా రుణాలు



అందిస్తున్నామని, దీనిని తప్పుదోవ పట్టించడానికి వైసిపి ప్రయత్నిస్తుందని తెలిపారు. అలాగే నోటీసులు ఇచ్చిన వారిలో కొందరు స్పందిస్తున్నారని, ఇంకా కొందరు స్పందించవలసి ఉందని తెలపడం జరిగింది.

# రూప రిసార్ట్స్ పై చర్యలు తీసుకోవాలంటూ కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన శుభా కాంగు




**సిటిజన్ టైమ్స్ అల్లూరి జిల్లా: మార్చి 31**

అల్లూరి జిల్లా పాడేరు ప్రధాన కేంద్రంలోని బాలల పరిరక్షణ వేదిక కార్యాలయంలో రాష్ట్ర కో-కన్వీనర్ కాంగు శుభ మంగళవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కొన్ని నెలల క్రితం అరకు ప్రధాన కేంద్రంలోని రూప రిసార్ట్స్‌లో పనిచేసే గిరిజన యువకులతో రిసార్ట్స్ యాజమాన్యం గంజాయి రవాణా చేయించిందని ఆరోపించారు. ఆ యువకులు విజయవాడలో గంజాయితో పట్టుబడి, వారి మీద కేసులు నమోదయ్యాయని తెలిపారు. ఈ ఘటనపై స్పందించిన బాలల పరిరక్షణ వేదిక సభ్యులు అప్పట్లో అరకు పరిసర ప్రాంతాల్లోని రూప రిసార్ట్స్‌ను సందర్శించి పరిస్థితులను పరిశీలించినట్లు చెప్పారు. గిరిజన యువకులతో అక్రమ కార్యకలాపాలు చేయించిన యాజమాన్యంపై కేసు నమోదు చేసి, రిసార్ట్స్‌ను సీజ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ విషయంపై సంబంధిత అధికారులకు అప్పటికే ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆమె విమర్శించారు. తాజాగా జిల్లా కలెక్టర్‌తో పాటు ఐటిడిఏ పీఓకు మరోసారి ఫిర్యాదు చేయగా, తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అదేవిధంగా, ఏజెన్సీ ప్రాంతాల్లో కొంతమంది గిరిజనులకు స్వల్ప మొత్తంలో డబ్బు ఆశ చూపించి, వారి పేర్లపై రిసార్ట్స్ నిర్వహిస్తూ కోట్ల రూపాయల వ్యాపారం చేస్తున్నారని ఆరోపించారు. ఈ రిసార్ట్స్ వెనుక అక్రమ కార్యకలాపాలు జరుగుతున్నాయని కూడా పేర్కొన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోకపోతే, గిరిజనులతో కలిసి గ్రామ స్థాయిలో ఆందోళనలు చేపట్టి, ప్రభుత్వ కార్యాలయాలను ముట్టడి చేస్తామని హెచ్చరించారు.

# మాజీ సీఎం జగన్‌ను కలిసిన ముత్యాల నారాయణరెడ్డి

**సి ఎస్ పురం, సిటిజన్ టైమ్స్ మార్చి 31**

తాడేపల్లిలోని వైఎస్ఆర్సీపీ క్యాంప్ కార్యాలయంలో మంగళవారం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని జిల్లా వైఎస్ఆర్సీపీ ప్రధాన కార్యదర్శి ముత్యాల నారాయణరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్ జగన్ ఆత్మీయంగా పలకరించారని, స్థానిక రాజకీయ పరిణామాలు, పార్టీ బలోపేతానికి చేపట్టాల్సిన చర్యలు, స్థాయిలో పార్టీ కార్యకర్తలను మరింత చైతన్యపరిచే మార్గాలపై చర్చించినట్లు తెలిపారు ప్రజలతో మమేకమై, సమస్యలను దగ్గరగా తెలుసుకుంటూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి సూచించినట్లు తెలిపారు.

# టియుడబ్ల్యూజే (హెచ్ 143) కి తిరుగులేదు, ఎవరు పోటీ రారు

## రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సాగర్.

## ఇబ్రహీం పట్నం నియోజకవర్గం తెంజు నూతన అధ్యక్షుడిగా వరికుప్పల అశోక్.

## ఇబ్రహీం పట్నం నియోజకవర్గం -టీయూడబ్ల్యూజే జనరల్ సెక్రటరీగా మోలుగు శ్రీనివాస్.






**హైదరాబాద్,(ఇబ్రహీంపట్నం) సిటిజన్ టైమ్స్, మార్చి 31**

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ వైష్ణవి గార్డెన్ లో టీయూడబ్ల్యూజే (హెచ్ 143) ఇబ్రహీంపట్నం నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం మంగళవారం నియోజకవర్గ అధ్యక్షులు సురమోని సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సాగర్, ప్రధాన కార్యదర్శి గాదం రమేష్ లు హాజరయ్యారు. ముందుగా నియోజకవర్గ తెంజు నూతన అధ్యక్షుడిగా వరికుప్పల అశోక్ ను, టీయూడబ్ల్యూజే జనరల్ సెక్రటరీగా మోలుగు శ్రీనివాస్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ... జర్నలిస్టులు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మరియు అప్పుడున్నటువంటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని తెలంగాణ లోని అప్పటి 10 జిల్లాలలో రంగారెడ్డి జిల్లాలో ఉన్నటువంటి టియుడబ్ల్యూజే జర్నలిస్టుల పాత్రని నెంబర్ వన్ స్థానం ఉందని, అప్పటి మొదటి ప్రభుత్వం కేసీఆర్ యొక్క ప్రభుత్వపాలకులని కొద్దిసేపు పక్క పెడితే మన హక్కుగా మనం ఒక ట్రేడ్ యూనియన్ విధానంలో మనకు ఉన్నటువంటి పరిధిలో పోరాటం చేసి ఆ ప్రభుత్వం మీద స్నేహపూర్వకమైనటువంటి సంప్రదింపులు కావచ్చు, లేదంటే తేడా వచ్చినప్పుడు కేసీఆర్ యొక్క ప్రభుత్వంలో కూడా తెలంగాణ వ్యాప్తంగా జర్నలిస్టులు ఉవ్వెత్తున ఉద్యమానికి రెడీ అవుతున్నామని చెప్పేసి ఒక ఆందోళన కార్యక్రమం తీసుకుంటే 24 గంటలలో హక్కుల సాధన కోసం మన యూనియన్ పోరాటాన్ని ప్రభుత్వం గుర్తించింది. మన యూనియన్ మొదటి నుంచి కూడా పోరాటం కొనసాగిస్తూ వచ్చింది. జర్నలిస్ట్ ల కుటుంబాలు నాణ్యమైన విద్యను, నాణ్యమైన వైద్యాన్ని పొందారు. ఈ విషయం ఇతర యూనియన్ వాళ్లు మననం చేసుకోవాలి అన్నారు. ఎలక్ట్రానిక్ మీడియాకు, ప్రింట్ మీడియాలో కూడా కేటగిరి వంతుగ,పెద్ద పేపర్ లేదంటే,చిన్న చానెల్ అని విభజన చేసి సర్కులేషన్ ను బట్టి దాని యొక్క విధానాన్ని,విధివిధానాలు పర్ఫెక్ట్ గా ఉన్న వాటికి అప్పుడున్నటువంటి అక్రిడేషన్ కమిటీ చైర్మన్ అల్లం నారాయణ కృషి చేశారు. జర్నలిస్టుల సంక్షేమాన్ని గాలికి వదిలేసి వాళ్ళ యొక్క పత్రికలకు, వారి యొక్క ఛానల్ లకు రేటింగ్ పెంచుకుంటున్నారు ఇప్పుడు ఉన్నటువంటి మీడియా అకాడమీ నాయకులు. రాజ్యాంగబద్ధమైనటువంటి హోదాలో బాధ్యత కలిగినటువంటి ఒక నాయకుడు ఒక యూనియన్ నాయకులమని చెప్పుకుంటూ తన యూనియన్ నాయకులను పక్కన కూర్చోబెట్టుకుని తన స్వప్రయోజనాలకు ఇచ్చేటువంటి ప్రాధాన్యత జర్నలిస్టు నాయకునిగా మీడియాకు చైర్మన్ గా ఈ ప్రభుత్వంలో కీలకమైనటువంటి ఒక క్యాబినెట్ హోదాలో ఉన్నటువంటి నాయకుడిగా మీరు ఏం చేశారో చెప్పండి అన్నారు. అల్లం నారాయణ టియుడబ్ల్యూ యూనియన్ వలన జర్నలిస్టులకు ప్రాధాన్యత వచ్చిందని, జర్నలిస్టుల సంక్షేమం కోసం నిధులు ఇవ్వాల్సిందె అని ప్రభుత్వానికి చెప్తే మొట్టమొదటి ప్రభుత్వం 100 కోట్ల రూపాయల బడ్జెట్ ప్రకటన చేసి 42 కోట్ల రూపాయల నిధులను విడుదల చేయించిన చరిత్ర ఈ యూనియన్ ది అని అన్నారు. 250 జీఓకు వ్యతిరేకంగా డిసెంబర్ 27వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా పిలుపునిచ్చి వేలాది మంది జర్నలిస్టులు రోడ్డు మీదకు వచ్చి జిల్లా కలెక్టర్ కార్యాలయాలలో కలెక్టర్లకు మెమొరండం ఇస్తే తప్పని పరిస్థితుల్లో దిగి వచ్చినటువంటి ప్రభుత్వము ఐ.ఎన్.పి.ఆర్ ఏదైతే అధికారులు సమాచార శాఖ మంత్రి యొక్క ఆదేశానుసారం దిగివచ్చి ఆ జీవోను మళ్ళీ మార్పులు చేశారో అందరికీ తెలుసు అన్నారు. టీయూడబ్ల్యూజే (హెచ్ 143) కు తిరుగులేదు, మాకు పోటీ ఎవరూ లేరు, వాళ్ళు మాతో పాటు ఎవడు సాటి రాడు.మెజారిటీ జర్నలిస్టులు ఇబ్రహీంపట్నంలో మన యూనియన్ సభ్యులుగా ఉన్నారు. జర్నలిస్ట్ లకు ఏ ఆపద వచ్చిన అర్ధరాత్రి రెండు గంటలకు సమాచారం అందించిన ఎక్కడ ఆపద ఉన్నది అంటే అక్కడ వాలిపోయేటువంటి నాయకులుగా అందరిలో అందరి సంక్షేమం కోసం మన భవిష్యత్తు కోసం పనిచేయడానికి త్యాగంతో కూడుకున్నటువంటి వ్యక్తిత్వం ఉన్న వ్యక్తులకు మాత్రమే మన దగ్గర అవకాశం ఉంటుంది.అలాంటి ఆలోచనలు ఉన్న వ్యక్తులు ఇప్పుడు కూడా ఎవరైనా ఉంటే వెళ్ళిపోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బిరుదు చందర్, జిల్లా కోశాధికారి పి.వెంకటేష్, జిల్లా సంయుక్త కార్యదర్శి పల్లె వెంకన్న, జిల్లా కమిటీ సభ్యులు రాఘవేంద్ర చారి, జిల్లా కార్యవర్గ సభ్యులు దెంది హరికృష్ణ రెడ్డి, చెరుకూరి మహేందర్, చెరుకూరి రాజు, సీనియర్ జర్నలిస్టులు ఆర్ కే.యాదవ్, హనుమంతు సుదర్శన్, సురమోని బాబు, చెరుకూరి మల్లేష్, సంతోష్, సురేష్, వెంకటేష్, రాజు, భూ చక్రం గౌడ్, గోవర్ధన్, మహేష్ చారీ, విజేయ్, గిరి, నరేందర్ రెడ్డి, నరేందర్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల మేలుకోసం మార్కెట్ కమిటీలు కృషి చేయాలి...

## సమర్థవంతమైన నాయకులు మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్లుగా బాధ్యతలు స్వీకరించడం సంతోషకరం...

## అన్నదాతల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుంది...

## కొత్తపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, సభ్యుల ప్రమాణస్వీకారంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు...



**కొత్తపేట సిటిజన్ టైమ్స్ మార్చి 31**

వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, సభ్యులు రైతులకు అందుబాటులో ఉంటూ, వారికి అన్ని విధాలా మేలు చేయడానికి కృషి చేయాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పిలుపునిచ్చారు.ముందుగా రావులపాలెం పార్టీ కార్యాలయం నుండి కూటమి నాయకులతో కలిసి ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మరియు జనసేన ఇంచార్జి బండారు శ్రీనివాస్ రావులపాలెం సెంటర్ లో ఉన్న కళా వెంకట్రావు విగ్రహానికి పూలమాల వేసి ర్యాలీ గా ఎం కె ఆర్ ఫంక్షన్ కి చేరుకున్నారు.అనంతరం ఎం కె ఆర్ ఫంక్షన్ హాల్ నందు జరిగిన కొత్తపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, సభ్యుల ప్రమాణస్వీకార మహోత్సవంలో అయన ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్,శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం,రాష్ట్ర బీసీ కోఆపరేషన్ చైర్మన్ రెడ్డి అనంతకుమారి,అనపర్తి తెలుగుదేశం నియోజకవర్గ పరిశీలకులు ఆకుల రామకృష్ణ, గ్రంధాలయ చైర్మన్ సాయిబాబు,రాజోలు ఇంచార్జి గొల్లపల్లి అమూల్య, డీసీఎంఎస్ చైర్మన్ పిచ్చేట్టి చంద్రమౌళి, రామచంద్రపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ రిషి,కె వి సత్యనారాయణ రెడ్డి, పాలూరి సత్యానందం తదితరులతో కలిసి పాల్గొన్నారు. ప్రధాని మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల సారధ్యంలో ఎన్డీఏ ప్రభుత్వం కేంద్రంలో, రాష్ట్రంలో ప్రజా రంజకమైన పాలన అందిస్తుందన్నారు. ప్రజలు ఏ నమ్మకంతో అయితే కూటమి ప్రభుత్వానికి అధికారం కట్టబెట్టారో ఆ నమ్మకాన్ని నిలబెట్టుకుంటుందన్నారు. సమర్థవంతమైన నాయకులకు, పనిచేసే నాయకులకు, ప్రజల్లో ఉండే నాయకులకు ఎన్డీఏ కూటమి తరపున కొత్తపేట మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, సభ్యులుగా అవకాశం ఇవ్వడం శుభ పరిణామమన్నారు. కొత్తపేట నియోజకవర్గంలోనే మూడవ అతిపెద్ద గ్రామమైన వానపల్లికి నేడు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా ప్రమాణస్వీకారం చేసిన పల్లి మంగాదేవి సర్పంచ్ గా ఒకసారి, ఆమె భర్త భీమారావు సర్పంచ్ గా రెండుసార్లు పనిచేసి ఆ గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించారన్నారు. ఒకనాడు వెనుకబడిన గ్రామంగా ఉన్న వానపల్లిని ముఖ్యమంత్రి సైతం వచ్చి అభినందించేలా వారు అభివృద్ధి చేశారన్నారు.ఇక కొత్తపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా ప్రమాణస్వీకారం చేసిన కంఠంశెట్టి శ్రీనివాసరావు సుదీర్ఘంగా తెలుగుదేశం మండల పార్టీ ప్రెసిడెంట్ గా, కొత్తపేట గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ గా అనేక సేవలు అందించారని అటువంటి నాయకునికి అవకాశం ఇవ్వడం తెలుగుదేశం పార్టీ కార్యకర్తకు దక్కిన గౌరవంగా ఎమ్మెల్యే అభివర్ణించారు. వ్యవసాయం, రైతన్నల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందన్నారు. దేశ వ్యవసాయ ఉత్పత్తుల్లో 10 శాతం ఆంధ్రప్రదేశ్ నుంచే వస్తుందన్నారు. వ్యవసాయ వృద్ధి రేటు 15శాతానికి పెంచాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు కృషిచేస్తున్నారన్నారు. సేంద్రీయ వ్యవసాయంపై దృష్టి సారించడం, బిందు సేద్యం, గిట్టుబాటు ధరలు,ధాన్యం కొనుగోళ్లు తదితర అంశాల్లో పెనుమార్పులు తీసుకొస్తున్నారన్నారు. తన హయంలోనే రావులపాలెం మార్కెట్ యార్డు నిర్మాణం జరిగిందన్నారు.అరటి, కొబ్బరి పంటల ఉప ఉత్పత్తులపై సైతం దృష్టి సారించాలన్నారు. అరటి వ్యర్థాలతో ఉత్పత్తులు తయారు చేయడానికి ఎంఎస్ఎమ్ఈ పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తున్నామన్నారు. దేవరపల్లి లో బనానా ఇంక్యూబేషన్ సెంటర్ ఏర్పాటుకు రెండు ఎకరాలను కేటాయించడం జరిగిందన్నారు. అందరూ కలిసికట్టుగా పనిచేసి రైతన్నల సంక్షేమానికి కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంక్షేమ పాలన అందించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యం

## సంక్షేమ కార్యక్రమాల అమలుపై అధికారులు, సిబ్బంది క్షేత్ర స్థాయిలో మరింత చిత్తశుద్ధితో పనిచేసి

## ప్రజల ఆదరాభిమానాలు పొందాలని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సూచించారు



**దెందులూరు:( సిటిజన్ టైమ్స్ ): మార్చి:31**

పెదవేగి మండలం దుగ్గిరాల్లోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఉదయం పలువురు నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, అధికారులు ప్రజలు దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలను, పలు ఆహ్వాన పత్రికలను అందజేశారఈ సందర్భంగా పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు స్వీకరించిన దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ గారు వాటిని పరిశీలించిన అనంతరం సత్వరమే వాటిని పరిష్కరించేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ "దెందులూరు నియోజకవర్గాన్ని సమగ్రాభివృద్ధి పథంలో నడిపించేందుకు ఇప్పటికే గ్రామ గ్రామాన కూడా మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తూ ఇటీవల మరో 100కు పైగా అనేక అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని, వాటితోపాటు ప్రజలకు మెరుగైన సంక్షేమ పాలన అందించేందుకు కూటమప్రభుత్వం ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను సైతం ఎలాంటి రాజకీయ వర్గ విభేదాలు లేకుండా,నిష్పక్షపాతంగా పారదర్శకంగా పథకాలను అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. అయితే కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ సంక్షేమ కార్యక్రమాల అమలులో క్షేత్రస్థాయిలో వీటిని అమలు చేయాల్సినటువంటి కొందరు అధికారులు, సిబ్బంది పథకాల అమలుపై అలసత్వం ప్రదర్శిస్తున్నారని, అర్హులైన వారి జాబితాలను సిద్ధం చేయడం, వారి సమగ్ర వివరాలు నమోదు చేయడం, అదేవిధంగా అర్హులైన వారికి ఏదైనా సాంకేతిక సమస్య వల్ల పథకాలు లభించకపోతే వాటిని గ్రీవెన్స్ నమోదు చేయించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడంలో కొంత అలసత్వాన్ని ప్రదర్శిస్తున్నారని, ఇకపై ఎవరైనా అధికారులు గానీ సిబ్బంది గానీ ప్రజా సమస్యలు పరిష్కారంలో గాని, సంక్షేమ కార్యక్రమాల అమలులో గాని ఉదాసీనత ప్రదర్శిస్తే ఉపేక్షించబోమని తెలిపారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో విజయవంతంగా ప్రతి అర్హుడైన లబ్ధిదారుడికి చేరే విధంగా ఆయా గ్రామాలకు చెందిన సచివాలయాల సిబ్బంది, వారి విభాగాల ఉన్నతాధికారులు పూర్తిస్థాయిలో బాధ్యత తీసుకొని చిత్తశుద్ధితో కృషి చేయాలని, తద్వారా కూటమి ప్రభుత్వం లక్ష్యం నెరవేరి ప్రజలకు మరింత సంక్షేమం అమలు జరుగుతుందని, తద్వారా అధికారులు సిబ్బంది పట్ల కూడా ప్రజలకు మరింత గౌరవం , అభిమానం పెరుగుతుందని, ఈ అంశం అమలు జరిగేలాగా స్థానిక గ్రామాల్లోని కూటమి నాయకులు సైతం బాధ్యత వహించాలని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, పలువురు అధికారులు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజా దర్బార్

## రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



**టెక్కలి:( సిటిజన్ టైమ్స్) మార్చి:31:**

ప్రజా సంక్షేమమే పరమావధిగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. మంగళవారం శ్రీకాకుళం జిల్లా, టెక్కలి నియోజకవర్గం, నిమ్మాడలోని తన క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన 'ప్రజా దర్బార్' కార్యక్రమాన్ని నిర్వహించారు, నందిగాం, టెక్కలి మండలాల నుండి పెద్ద ఎత్తున తరలివచ్చిన ప్రజల నుంచి వినతులను మంత్రి స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రజా దర్బార్‌కు వచ్చిన వినతుల్లో అత్యధికంగా భూమి సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులు ఉన్నాయని తెలిపారు.గత ప్రభుత్వ పాలనలో జరిగిన తప్పిదాల వల్ల, రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం కారణంగా అనేకమంది పేదల భూములు ఇతరుల పేర్లకు మార్పిడి అయ్యాయి. బాధితులకు న్యాయం జరిగేలా రెవెన్యూ అధికారులతో మాట్లాడి ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించి న్యాయం జరిగేలా చేస్తామని తెలిపారు, మౌలిక సదుపాయాలకు పెద్దపీట గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పేర్కొన్నారు. ఇందులో భాగంగా రహదారుల నిర్మాణం, గ్రామాల్లో సీసీ రోడ్లు లేని గ్రామం ఉండకూడదని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. శాఖల సమన్వయం పంచాయతీరాజ్, రహదారులు, గ్రామీణ నీటి సరఫరా శాఖల అధికారులు అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని సూచించారు. వేసవి నేపథ్యంలో ఎక్కడా తాగునీటి కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజా సంక్షేమమే ప్రథమ ప్రాధాన్యత విద్య, వైద్యం మరియు ఆరోగ్య రంగాలకు ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యత ఇస్తుందని, సామాన్య ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శక పాలన అందిస్తామని మంత్రి అచ్చెన్నాయుడు పునరుద్ఘాటించారు. సమస్య ఏదైనా సరే, నేరుగా తన దృష్టికి తీసుకురావచ్చని ప్రజలకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు కింజరాపు హరివర ప్రసాద్ వున్నారు.

## *సైలోమ్ బ్లైండ్ సెంటర్ (ఎస్బిసి) సంస్థ అధినేత ఎస్ ప్రవీణ్ చక్రవర్తి కి ఎమ్మెల్యే నానాజీ చేతుల మీదుగా గౌరవ పురస్కారం*



**కాకినాడ మార్చి 31 సిటిజన్ టైమ్స్**

సేవ మూర్తి సైలోమ్ బ్లైండ్ సెంటర్ ఎస్బిసి సంస్థ అధినేత ఎస్ ప్రవీణ్ చక్రవర్తికి బిఫోర్ స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా గౌరవ పురస్కారం లభించింది. ఈ సందర్భంగా కాకినాడ రూరల్ మండలం కార్యాలయంలో ఎమ్మెల్యే అధ్యక్షతన ఆయన చేతుల మీదుగా గౌరవ పురస్కరణ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పంతం నానాజీ మాట్లాడుతూ బంగారు కుటుంబాల కోసం మార్గదర్శకంగా కుటుంబాలను దత్తత తీసుకుని అభివృద్ధి చేయడంలో భాగ స్వామ్యం అయినందుకు ప్రవీణ్ చక్రవర్తికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ప్రవీణ్ చక్రవర్తి మాట్లాడుతూ పేద మరియు అవసరమైన పిల్లలకు విద్య నివాసం ఆహారం అందించడం ద్వారా సమాజంలో మార్పు తీసుకొస్తుంది అదే విధంగా గర్భిణీ స్త్రీలు మరియు హెచ్ఐవి ప్రభావిత పిల్లలకు పోషకాహార కిట్లు వృత్తి శిక్షణ కార్యక్రమాలు మరియు మానవతా సహాయం ఇటువంటి కార్యక్రమాలను ప్రభుత్వ శాఖలతో సమన్వయంతో నిర్వహిస్తు న్నామని అన్నారు. అలాగే తమ సేవలను మరింత విస్తరించి ఎందుకు ప్రయాణం ఇస్తుందని భవిష్యత్తులో కూడా సమాజానికి మరింత సేవ చేయడానికి ముందు ఉంటారని ప్రవీణ్ చక్రవర్తి తెలియజేశారు. నాకు గౌరవ పురస్కారం అందజేసిన ఎమ్మెల్యే కి నాకు సహరించిన వారందరికీ ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సహకరించిన జనసేన సీనియర్ నాయకులు పాండ్రంకి రాజు మరియు పి. ఫోర్ సిబ్బంది సురేష్ , విహారిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## బార్ అసోసియేషన్ రాజోలు జనరల్ సెక్రటరీకి ఘన సన్మానం

**రాజోలు సిటిజన్ టైమ్స్ మార్చి 31**

నియోజకవర్గం జనసేన పార్టీ లీగల్ సెల్ కన్వీనర్, న్యాయవాది , అయిన యేపుగంటి ఏడుకొండలు రాజోలు బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ గా ఏకగ్రీవం గా ఎన్నికైన సందర్భంగా రాజోలు జనసేన కూటమి నాయకులు ఆయన ఆఫీసు వద్ద అభినందనలు తెలియజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన ఎంపీటీసీ సభ్యురాలు శ్రీమతి దార్ల కుమారలక్ష్మి ,షేక్ ఇస్మాయిల్,బొమ్మిడి ఉమామహేశ్వర రావు , విప్పర్తి సాయి బాబు , జన సేన వీర మహిళ బలబద్రపు నీరజ, బారం రాజా, మొల్ల సర్దార్, గర్నెపూడి సత్యనారాయణ , న్యాయవాదులు వడ్డి ప్రభాకర్ రావు ,చింతా ప్రసాదరావు కూటమి నాయకులు, జన సేన వీర మహిళలు,పాల్గొని ఏడుకొండలు ను అభినందించారు.



# పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ

**ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఐపీఎస్.**

**పలు రికార్డులు, ఫైల్స్ తనిఖీ సిబ్బంది**

**పని తీరుపై ఆరా**

**నేరాల నియంత్రణ రోడ్డు భద్రతపై ప్రత్యేక దృష్టి**

**క్రికెట్ బెట్టింగ్ అరికట్టడంపై కట్టుదిట్టమైన చర్యలు**





**కంభం, సిటిజన్ టైమ్స్ మార్చి 31**

పోలీస్ స్టేషన్ స్థితిగతులు సిబ్బంది పని తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించడానికి కంభం పోలీస్ స్టేషన్ ను మంగళవారం జిల్లా ఎస్పీ ఆకస్మికంగా సందర్శించి, తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీలలో భాగంగా స్టేషన్ పరిసరాలు, వివిధ గదులు, విధుల్లో ఉన్న సిబ్బంది పనితీరు, డ్యూటీల కేటాయింపు, రిసెప్షన్ కౌంటర్ నిర్వహణ, ఫిర్యాదుల స్వీకరణ విధానం, రికార్డ్స్ మరియు తదితర అంశాలను పరిశీలించారు. కంభం పోలీస్ స్టేషన్ లో మొక్కల నాటి, ఆవరణ పరిశుభ్రంగా, పచ్చదనం ఆహ్లాదకరంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో లా అండ్ ఆర్డర్, నేర నివారణ వ్యూహాలపై తీసుకుంటున్న చర్యలపై అధికారులను ఆరా తీసి పలు సూచనలు చేసారు. పెండింగ్ కేసులలో విచారణ త్వరగతిన పూర్తి చేయాలని, కేసుల విచారణకు చేపట్టవలసిన విధానం గురించి దిశానిర్దేశం చేశారు. నమోదైన కేసులను త్వరితగతిన పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. నేరాలు కట్టడికి గస్తి ముమ్మరం చేయాలని, అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా నిరంతర గస్తీ నిర్వహించేటట్లు, నైట్ బీట్ డ్యూటీ చేస్తున్న సిబ్బందిని తరచూ అప్రమత్తంగా చెయ్యాలని, డయల్ 112 ఫిర్యాదులు రాగానే వెంటనే స్టేషన్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య ను పరిష్కరిశీచేటట్లు చూడాలన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించాలని పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు. పోలీసు స్టేషన్ కు ఫిర్యాదు చేయుటకు వచ్చే ఫిర్యాదులుదారులు పట్ల, మర్యాదపూర్వకంగా మాట్లాడి వారి యొక్క సమస్య తెలుసుకొని వెంటనే విచారణ చేసి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఎస్పీ సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, జిల్లాలో నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ మరియు రోడ్డు భద్రతపై జిల్లా పోలీస్ శాఖ సమర్థవంతంగా పనిచేస్తోందని తెలిపారు. బేసిక్ పోలీసింగ్, విజిబుల్ పోలీసింగ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలను పటిష్టంగా అమలు చేయడంతో శారీరక నేరాలు మరియు కేసులు తగ్గుముఖం పట్టాయని వెల్లడించారు.

రోడ్డు ప్రమాదాల నివారణ దృష్ట్యా ప్రతిరోజూ వాహనాలను తనిఖీ చేస్తున్నామని, ముఖ్యంగా బస్సులపై ప్రత్యేక దృష్టి సారిస్తూ వాటి ఫిట్‌నెస్, డ్రైవర్ లైసెన్స్, ఎగ్జిట్ డోర్స్, డ్రైవర్ ఆరోగ్య పరిస్థితి, ఫైర్ సేఫ్టీ వంటి అంశాలను క్రమం తప్పకుండా పరిశీలిస్తున్నామన్నారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలను మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలని, బస్సులో ఏవైనా అనుమానాస్పద పరిస్థితులు గుర్తించినట్లయితే వెంటనే కంట్రోల్ రూమ్‌కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని సూచించారు. అవసరమైతే రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ అథారిటీకి తెలియజేసి తగిన చర్యలు తీసుకొని సర్దుబాటు చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే ప్రయాణికులు డ్రైవర్ పరిస్థితిని ఎప్పటికప్పుడు గమనిస్తూ జాగ్రత్తగా ప్రయాణించాలన్నారు. రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించాలని వాహనదారులకు,ప్రజలకు సూచించారు.

ఐపీఎల్ క్రికెట్ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో దర్శి పోలీస్ స్టేషన్ పరిధిలో క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడిన అరుగురిని అరెస్ట్ చేసి జైలుకు పంపినట్లు, మరికొందరికి నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. యువత, విద్యార్థులు బెట్టింగ్ వంటి అక్రమ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, క్రికెట్‌ను వినోదం కోసమే ఆస్వాదించాలని సూచిస్తూ పోలీస్ స్టేషన్ పరిధిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

జిల్లా ఎస్పీ వెంట మార్కాపురం డిఎస్పి నాగరాజు, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, డిసిఆర్ బి ఇన్స్పెక్టర్ దేవ ప్రభాకర్, కంభం సీఐ కె.మల్లికార్జున్ రావు, ఎస్సై శివకృష్ణారెడ్డి మరియు సిబ్బంది ఉన్నారు.

## అంగన్వాడీలకు వేతనాలు పెంచాలి- సిఐటియు



**గిద్దలూరు, సిటిజన్ టైమ్స్ మార్చి 31**

గిద్దలూరు ఎమ్మార్వో కార్యాలయం నుండి సిడిపిఓ కార్యాలయం వరకు అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ నిరసన ర్యాలీలో అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ అధ్యక్ష కార్యదర్శులు లు డి స్వర్ణ ఏ మునెమ్మ మాట్లాడుతూ ఎన్నికల కంటే ముందు తెలుగుదేశం కూటమి ప్రభుత్వం మేము అధికారంలోకి వస్తే అంగన్వాడీలకు వేతనాలు పెంచుతామని ఎన్నికల మ్యానిఫెస్టో పొందుపరిచి నేటికీ దాదాపు రెండు సంవత్సరాలు అవుతున్న అంగన్వాడీల సమస్యలు పరిష్కారం చేయకుండా కూటమి ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తుందని అన్నారు. సమస్యలు పరిష్కారం చేయాలని దశలవారీగా ఆందోళన చేస్తున్న అంగన్వాడీల పట్ల రాష్ట్ర ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని అంగన్వాడీల శక్తిని రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేస్తామన్నారు. అంగన్వాడీల సమస్య పరిష్కారం చేయకపోతే సమ్మె చేసేందుకైనా సిద్ధంగా ఉన్నామన్నారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు టి ఆవులయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అంగన్వాడీ లను, వివిధ ప్రభుత్వ పథకాలలో పనిచేస్తున్న స్కీమ్ వర్కర్స్ తోటి వెట్టి చాకిరి చేయించుకుంటుందని కనీస వేతనాలు పెంచకుండా కార్మికులను ఆర్థిక ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని కూటమి ప్రభుత్వం నిలబెట్టుకోవాలని లేనిపక్షంలో కార్మిక సంఘం ఐక్యం చేసి ఆందోళన చేస్తామన్నారు. కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకులు ఎన్ విజయ, డి సుజాత, రాధా ,లక్ష్మి దేవి, మన్నెమ్మ సి ఐ టి యు నాయకులు డి థామస్ తదితరులు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా విజయం సాధించిన శేష శయనా రెడ్డి



**గిద్దలూరు, సిటిజన్ టైమ్స్ మార్చి 31**

గిద్దలూరు బార్ అసోసియేషన్ (న్యాయవాదుల సంఘం) ఎన్నికల్లో అధ్యక్షునిగా పాలుగుళ్ళ నాగ శేష శయనా రెడ్డి విజయం సాధించారు. ఈయన తన ప్రత్యర్థి పరదేశి నిరంజన్ కుమార్ పైన భారీ మెజారిటీతో విజయం సాధించారు. ప్రధాన కార్యదర్శిగా భూతపాటి ఐజాక్ తన ప్రత్యర్థి ఉదయగిరి మల్లికార్జున రావు పైన భారీ మెజారిటీతో విజయం సాధించగా, కోశాధికారిగా షేక్ ఫాజిల్ తన ప్రత్యర్థి కాల్వ సత్య సులోచన పైన భారీ మెజారిటీ తో విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో సీనియర్ న్యాయవాది యస్.వి. నాగేంద్ర బాబు ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. అత్యంత ఉత్కంఠ భరితంగా గిద్దలూరు కోర్టు కాంప్లెక్స్ లో జరిగిన ఈ ఎన్నికల్లో ప్రత్యర్థులు భారీ మెజారిటీతో ఓడిపోవడం విశేషం. ఈ ఎన్నికల్లో ఉపాధ్యక్షునిగా ఆవులమంద తిరుమల ప్రసాద్, ఉప కార్యదర్శిగా చల్లగాలి పోలయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు . ఈ ఎన్నికలతో నూతన కార్యవర్గంగా ఏర్పడిన అధ్యక్షులు పాలుగుళ్ళ నాగ శేష శయనా రెడ్డి, ఉపాధ్యక్షులు ఆవులమంద తిరుమల ప్రసాద్, ప్రధాన కార్యదర్శి భూతపాటి ఐజాక్, ఉప కార్యదర్శి చల్లగాలి పోలయ్య, కోశాధికారి షేక్ ఫాజిల్, స్పోర్ట్స్ , కల్చరల్ కార్యదర్శి పాలుగుళ్ళ విజయ్ కుమార్ రెడ్డి, లైబ్రేరియన్ ఎమ్మె రైడర్ బాబు సీనియర్, జూనియర్ న్యాయవాదులు,, శ్రేయోభిలాషులు శుభాకాంక్షలు తెలిపారు. హ్యాట్రిక్ సాధించిన శేష శయనా రెడ్డి న్యాయవాది పాలుగుళ్ల నాగ శేష శయనా రెడ్డి గిద్దలూరు బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా వరుసగా మూడు సార్లు ఎన్నిక అయ్యి హ్యాట్రిక్ సాధించారు.

## జగనన్న కోసం సైనికుడిలపని చేస్తా

**యర్రగొండపాలెం, సిటిజన్ టైమ్స్ మార్చి 31**



బంగాళాఖాతాం లాంటి వైస్సార్సీపీ లొ కార్యకర్తగా, అభిమానిగా ఉండటం గొప్ప అదృష్టమని, జగనన్న కోసం కొస ఊపిరివరకు క్రియశీలక పాత్ర పోషించి జగనన్న సైనికుడిగా పార్టీ అభ్యున్నతికి పని చేస్తానని పెద్దారవీడు మండల సోషల్ మీడియా జనరల్ సెక్రటరీ తోట గురునాధం అన్నారు. మంగళవారం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతు తనను నమ్మి సోషల్ మీడియా లొ పదవి ఇచ్చిన ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ నమ్మకాన్ని వమ్ము చేయనని, జగనన్న జెండే తన ఎజెండాగా పార్టీ కోసం పని చేస్తానని అన్నారు. ప్రస్తుత రాజకీయాలు భ్రష్టు పట్టాయని, ప్రజలు జగనన్న మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారని అన్నారు. వైస్సార్సీపీ నాయకులపై అధికారపక్షం ఎన్ని కుట్రలు చేసిన సంక్షేమ సారధి జగనన్నకు ప్రజల నుండి దూరం చేయలేరని అన్నారు. సోషల్ మీడియా లొ జగనన్న చేపట్టిన ప్రజా పాలనను ప్రజలకు తెలుపుతామని, యర్రగొండపాలెంలో తాటిపర్తి చంద్రశేఖర్ ను మళ్ళీ గెలిపించుకుంటామని తెలిపారు.

## ఓబీసీ మహిళా సబ్ కోటాపై అన్ని పార్టీలు మౌనం వీడాలి -జాడి శ్వేత

**గిద్దలూరు, సిటిజన్ టైమ్స్ మార్చి 31**



2023 లో చేసిన మహిళా రిజర్వేషన్ చట్టానికి సవరణ చేసి, కేంద్రం 2029 నుండే అమలు జరపాలనుకోవడాన్ని స్వాగతిస్తున్నామని,కానీ గత మూడు దశాబ్దాలుగా ఓబీసీ సంఘాలు పోరాడుతున్న ఓబీసీ మహిళల ఉప-కోటా గురించి నోరెత్తకుండా అన్ని పార్టీలు మౌనం వహించడమేంటని,ఆంధ్ర ప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి జాడి శ్వేత సూటిగా ప్రశ్నించారు. "తాను ఓబీసీనే"అన్న ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ఎన్డీఏ కూటమి ప్రభుత్వం-పక్షాలకు గాని, అణగారిన వర్గాల ముఖ్యంగా ఓబీసీల అభ్యున్నతే మా లక్ష్యమనే కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి పార్టీలు గానీ, మహిళా రిజర్వేషన్లలో ఓబీసీ మహిళల సబ్ కోటా గురించి ఎందుకు మాట్లాడడం లేదో- ఓబీసీల పట్ల వారికున్న చిత్తశుద్ధి ఏపాటిదో తెల్పాలన్నారు. దేశ జనాభాలో 50 శాతానికి పైగా ఉన్న ఓబీసీల ప్రధాన డిమాండ్లపై మౌనం వహించడం గాని- తాత్సారం చేయడం గాని పాలక-ప్రతిపక్షాలకు తగదన్నారు. పేద బడుగు శ్రామిక వర్గ రాజ్య స్థాపనే మా లక్ష్యమనే కమ్యూనిస్టు పార్టీలు కూడా ఈ విషయమై మాట్లాడకుండా మౌనం వహించటం ఆశ్చర్యం కలిగిస్తుందని ఆమె ఆవేదన వ్యక్తంచేశారు. ఓబీసీల ఓట్లతో గద్దెనెక్కే నేటి అన్ని పాలక-ప్రతిపక్ష పార్టీలు ఓబిసి మహిళలకు సామాజిక న్యాయం అందించాల్సిన బాధ్యతను విస్మరించడం అన్యాయమన్నారు. గత ప్రభుత్వాలన్నీ పెడచెవిన పెట్టినా ఈనాటి ఒక ఓబీసీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వం లోని కేంద్ర ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కూడా"నిమ్మకు నీరెట్టినట్లు"ఉండటం తగదన్నారు. రాష్ట్రంలో తమది బీసీల పార్టీ అంటే..కాదు తమదే అసలైన బీసీల పార్టీ అంటూ పోటీ పడే తెలుగుదేశం వైసీపీ జనసేన పార్టీలు మహిళా రిజర్వేషన్లలో ఓబీసీ మహిళలకు ఉప-కోటా ఇప్పించి సామాజిక న్యాయం అందించాల్సిన బాధ్యత లేదా అన్నారు. అందుకే రాష్ట్రంలోని డబల్ ఇంజన్ ప్రభుత్వ పక్షాలతో పాటు వైసీపీ కూడా ఈ అంశంపై మౌనం వీడి అన్ని పక్షాలు కేంద్రంపై ఒత్తిడి పెంచాలన్నారు. ఓబీసీ సంఘాల ఆశలు-ఆకాంక్షల మేరకు జనగణనతో పాటు సమగ్ర కుల గణన- నియోజకవర్గాల పునర్విభజనలతో పాటు ఓబిసి మహిళలకు సబ్ కోటా చట్ట సవరణలను ఈ పార్లమెంటు సమావేశాలలోనే చేసి,2029 నుండే నూతన మహిళా రిజర్వేషన్ చట్టాన్ని అమలు చేయాలని జాడి శ్వేత భారత ప్రభుత్వానికి పార్లమెంటుకు మొత్తం రాజకీయ వ్యవస్థకు విజ్ఞప్తి చేశారు. ఇంకా ఈ సమావేశంలో బి.సి. సంఘ నాయకులు ఓ.వెంకటయ్య యాదవ్, బి.సి.సంఘ గిద్దలూరు మండల అధ్యక్షుడు అద్దంకి. మధుసూధనరావు , వర్రా. భూపాల్, బాల చెన్నయ్య, బాలయ్య యాదవ్, తదితరులు పాల్గొని

## టిడిపి నేత ముత్తుముల ఎల్లారెడ్డికి ఉగాది పురస్కారం




**కొమరోలు, సిటిజన్ టైమ్స్ మార్చి 31**

కొమరోలు మండలం బాదినేని పల్లె పంచాయతీ టీడీపీ యూనిట్ ఇన్చార్జి ముత్తుముల ఎల్లారెడ్డికి ఉగాది పురస్కారం లభించింది. హైదరాబాదులోని రవీంద్ర భారతి లో మనం ఫౌండేషన్ వ్యవస్థాపకులు కడప గాండ్ల డాక్టర్ చక్రవర్తి యాదవ్ ఆధ్వర్యంలో శ్రీ పరాభవ నామ ఉగాది సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఆ సందర్భంగా స్వచ్ఛందంగా సేవలు అందిస్తున్న ఆధ్యాత్మికంగా సామాజికంగా ప్రజలతో కలిసి పని చేస్తున్నందుకు గుర్తింపుగా పలువురికి ఉగాది పురస్కారాలు అందించి అభినందించారు. ఆ సందర్భంగా కొమరోలు మండలం బాదినేని పల్లె పంచాయతీకి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు ఎల్లారెడ్డిని సన్మానించి 2026 సంవత్సరానికి ఉగాది పురస్కారం అందించి అభినందించారు .ఆ కార్యక్రమంలో పాల్గొన్న విశ్రాంత కలెక్టర్ లక్ష్మీకాంతం, ఎం వి రావు ఫౌండేషన్ అధినేత లీలామోహన్ కృష్ణ, మాజీ కేంద్ర మంత్రివర్యులు వేణుగోపాల చారి, విశ్రాంత జడ్జి మాల్యాద్రి ,న్యా కంబాల శివ లీలారెడ్డి ,సురభి శంకర శర్మ అష్టావధాని ,తదితరులు ఎల్లారెడ్డి తో పాటు పలువురు సంఘ సేవకులకు ఉగాది పురస్కారాలు అందించి అభినందించారు. తాను చేస్తున్న సామాజిక ఆధ్యాత్మిక సేవలను గుర్తించి తనను ఉగాది పురస్కారానికి ఎంపిక చేసి పురస్కారం అందించి అభినందించిన డాక్టర్ చక్రవర్తి యాదవ్ తో పాటు కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథులకు ఎల్లారెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఎల్లారెడ్డికి ఉగాది పురస్కారం లభించడం పట్ల గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి, కొమరోలు మండలంలోని తెలుగుదేశం పార్టీ నేతలు కార్యకర్తలు అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## పారిశుద్ధ్యపు నిర్వహణ పట్ల ప్రత్యేక దృష్టి సారించాలి

### మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

**పొదిలి, సిటిజన్ టైమ్స్ మార్చి 31**



మునిసిపల్ అధికారులు పారిశుద్ధ్యపు నిర్వహణ పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని మార్కాపురం నియోజకవర్గ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ఆదేశించారు. మంగళవారం నాడు ఆయన పొదిలి మునిసిపల్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ జరిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నారాయణరెడ్డి మాట్లాడుతూ పట్టణంలో పారిశుద్ధ్యపు నిర్వహణ పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. పొదిలి పట్టణంలో పారిశుద్ధ్యపు నిర్వహణ లోపాబోయిష్టంగా ఉందని ఆయన అసహనం వ్యక్తం చేశారు. పట్టణంలో పారిశుద్ధ్యపు పరిస్థితి అధికారులకు కనిపించడం లేదా అని ఎమ్మెల్యే నారాయణరెడ్డి అధికారులపై మండిపడ్డారు. పారిశుద్ధపు లోపం వల్లనే అంటూ వ్యాధులు ప్రబలే అవకాశం ఉంటుందని, అందువల్ల పట్టణంలో పారిశుద్ధ్యపు నిర్వహణ పట్ల మునిసిపల్ అధికారులు ఎటువంటి నిర్లక్ష్యం చూపించిన, బాధ్యులపై చర్యలు తప్పవని ఎమ్మెల్యే నారాయణరెడ్డి హెచ్చరించారు. మునిసిపల్ అధికారులు తమ విధులను సక్రమంగా నిర్వర్తించడం ద్వారా ప్రజల అభిమానాన్ని పొందాలని ఎమ్మెల్యే నారాయణరెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నారాయణరెడ్డి వెంట తెలుగుదేశం నాయకులు మీగడ ఓబుల్ రెడ్డి, ముల్లా కుద్దూస్, తానికొండ వెంకట్రావు, వరి కుంట్ల అనిల్ కుమార్, షేక్ రసూల్, ఎస్. యాసిన్, పోపూరి నరేష్, వీరిశెట్టి సురేష్, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి జి ఎఫ్ ఎల్ ఎన్ పోటీలకు ఎంపికైన విద్యార్థులకు అభినందనలు





**కొమరోలు, సిటిజన్ టైమ్స్ మార్చి 31**

కొమరోలు మండల స్థాయిలో మంగళవారం నిర్వహించిన జి ఎఫ్ ఎల్ ఎన్ పోటీలలో విజేతలుగా నిలిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను మండల అధికారులు అభినందించారు. జిఎఫ్ఎల్ పోటీలను పాఠశాల స్థాయి, క్లస్టర్ స్థాయిలలో ఇటీవల నిర్వహించి విజేతలుగా నిలిచిన విద్యార్థులను మండల స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. కాగా మంగళవారం కొమరోలు లోని ప్రభుత్వ హైస్కూల్లో మండల స్థాయి జి ఎఫ్ ఎల్ ఎన్ పోటీలు నిర్వహించారు ఆ పోటీలలో విద్యార్థుల సామర్థ్యాలను కొలమానంగా చేసుకుని ప్రశ్నపత్రాలను రూపొందించి పోటీలు నిర్వహించారు. ఆ పోటీలలో ఒకటవ తరగతి నుంచి అయ్యవారిపల్లె మండల ప్రాథమిక పాఠశాల విద్యార్థిని పి వర్షిని, రెండవ తరగతి నుంచి నరసింహుని పల్లె మండల ప్రాథమిక పాఠశాల విద్యార్థిని జీ నమస్వి, మూడో తరగతి నుంచి అయ్యవారిపల్లె మండల ప్రాథమిక పాఠశాల విద్యార్థి ఈ రంగ వైష్ణవి, నాలుగవ తరగతి నుండి చింతల పల్లె మండల ప్రాథమిక పాఠశాల విద్యార్థి వై సామ్సన్ రాజు ,ఐదవ తరగతి నుంచి బ్రాహ్మణపల్లె మండల ప్రాథమిక పాఠశాల విద్యార్థి కే యషిత ,మండల స్థాయి పోటీలలో విజేతలుగా నిలిచారు వారందరినీ జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లుగా మండల అధికారులు ప్రకటించారు. ఆ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న మండల స్థాయి అధికారులతోపాటు, క్లస్టర్ చైర్మన్ విజేతలను అభినందించారు. ఆ కార్యక్రమంలో సిఆర్పీలు, ఎమ్మార్సీ సిబ్బంది ,పలు పాఠశాల ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డిని, వైవి సుబ్బారెడ్డిని కలిసిన పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి

**గిద్దలూరు, సిటిజన్ టైమ్స్ మార్చి 31**

గిద్దలూరు వైసిపి నాయకులు ఏపీ వైసీపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి మంగళవారం మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని, రాజ్యసభ ఎంపీ వైవి సుబ్బారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. తాడేపల్లి వైసీపీ కార్యాలయంలో కలిసి గిద్దలూరు తాజా రాజకీయ పరిస్థితులపై వివరించారు.పార్టీని బలోపేతం చేస్తూ కార్యకర్తలకు అండగా ఉంటూ ముందుకు వెళ్లాలని మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి, వైవి సుబ్బారెడ్డి గారు పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి కి సూచించారు.



# సీనియర్ హీరోల యంగ్ స్ట్రాటజీ!

టాలీవుడ్ లో ఇప్పుడు ఒక సరికొత్త ట్రెండ్ నడుస్తోంది. ఒకప్పుడు సీనియర్ హీరోలు కేవలం అనుభవజ్ఞులైన దర్శకులతోనే పనిచేయడానికి మొగ్గు చూపేవారు. కానీ మారుతున్న ప్రేక్షకుల అభిరుచులకు అనుగుణంగా తమను తాము కొత్తగా ఆవిష్కరించుకోవడానికి సీనియర్ స్టార్లు యంగ్ డైరెక్టర్ల వైపు చూస్తున్నారు. ఈ యంగ్ స్ట్రాటజీ టాలీవుడ్‌లో సరికొత్త రికార్డులకు పునాది వేస్తోంది. మెగాస్టార్ చిరంజీవి ఈ విషయంలో ముందు వరుసలో ఉన్నారు. ఈ ఏడాది సంక్రాంతికి మన శంకర వరప్రసాద్ గారు చిత్రంతో 400 కోట్ల వసూళ్లు సాధించి బాక్సాఫీస్ వద్ద సత్తా చాటారు.తాజాగా చిరంజీవి దసరా ఫేమ్ శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో ఓ కల్ట్ చిత్రం చేయడానికి రెడీ అవుతున్నారు. దర్శకుడిగా శ్రీకాంత్ కు ఇది మూడవ చిత్రం మాత్రమే. అయినా అన్నయ్య ఎక్కడా వెనక్కి తగ్గలేదు. తన మార్క్ హిట్ ఇస్తాడు? అనే నమ్మకంతో ముందుకెళ్తున్నారు. ఈ చిత్రాన్ని నేచురల్ స్టార్ నాని సమర్పిచడం అన్కనది మరో ఎత్తు. ఈ ఛాన్స్ తో చిరంజీవి కుర్ర హీరోలకు ఏమాత్రం తీసిపోని ఎనర్జీతో మరో సినిమా చేస్తున్నారని క్లారిటీ వచ్చేసింది. అలాగే నటసింహ నందమూరి బాలకృష్ణ కూడా పంథా మార్చుకున్నారు. వరుస హిట్లతో దూసుకుపోతున్న బాలయ్య తన 112వ సినిమా కోసం సరిపోదా శనివారం ఫేమ్ వివేక్ ఆత్రేయకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు ప్రచారంలో ఉంది.క్లాస్ కథలు రాసే వివేక్ ఆత్రేయ బాలయ్య కోసం ఓ పవర్‌ఫుల్ గ్యాంగ్‌స్టర్ డ్రామాను సిద్ధం చేసినట్లు సమాచారం. ఈ క్రేజీ కాంబినేషన్ 2027 సమ్మర్ కానుకగా విడుదలయ్యే అవకాశం ఉంది. బాలయ్య మాస్ ఇమేజ్‌కు వివేక్ ఇంటెలిజెంట్ స్క్రీన్‌ప్లే తోడైతే బాక్సాఫీస్ వద్ద జాతరే. అక్కినేని నాగార్జున తొలి నుంచి కొత్త దర్శకులను ప్రోత్సహించడంలో ముందుంటారు. తాజాగా తన ప్రతిష్టాత్మక 100వ సినిమా బాధ్యతలను కోలీవుడ్ యంగ్



కర్లీ హెయిర్ మోడ్ ఆన్: ప్రకృతి పావని ఆత్మవిశ్వాసం & ఆకట్టుకునే అవతార్



డైరెక్టర్ కార్తీక్ తంగవేలుకు అప్పగించిన సంగతి తెలిసిందే. దర్శకుడిగా కార్తీక్ కి పెద్దగా అనుభవం లేదు. తొలి సినిమా కూడా భారీ విజయం సాధించింది లేదు.

కానీ నాగ్, కార్తీక్ కథను, మేకింగ్ ను నమ్మి ముందుకెళ్తున్నారు. ల్యాండ్ మార్క్ చిత్రాన్నే కార్తీక్ చేతుల్లో పెట్టారంటే యంగ్ మేకర్ ని కింగ్ ఎంతగా నమ్ముతున్నారు? అన్నది అద్దం పడుతుంది. నాగ్ కెరీర్‌లో మైలురాయిగా నిలిచిపోయే చిత్రమవుతుందని అభిమానులంతా కాన్ఫిడెంట్ గా ఉన్నారు. విక్టరీ వెంకటేష్ కూడా ఈ యంగ్ డైరెక్టర్ల రేసులో వెనుకబడలేదు. త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో ఆదర్శ కుటుంబం పూర్తి చేసిన వెంటనే తన ఫేవరెట్ డైరెక్టర్ అనిల్ రావిపూడితో మరోసారి చేతులు కలపనున్నారు. ఈ చిత్రంలో నందమూరి కళ్యాణ్ రామ్ కూడా ఒక కీలక పాత్రలో నటిస్తుండటం విశేషం.దగుబాటి - నందమూరి హీరోలను ఒకే తెరపై చూపించడం అనీల్ కు ఇదే తొలిసారి. 2027 సంక్రాంతికి ఒక క్లీన్ ఫ్యామిలీ ఎంటర్టైనర్‌ను అందించబోతున్నారు. మొత్తానికి టాలీవుడ్ సీనియర్ హీరోలు తమ అనుభవాన్ని యంగ్ డైరెక్టర్ల కొత్త ఆలోచనలతో జోడించి బాక్సాఫీస్ వద్ద సునామీ సృష్టించేందుకు సిద్ధమయ్యారు. ఈ మార్పు కేవలం వసూళ్లకే కాకుండా తెలుగు సినిమా పరిధిని పెంచడానికి కూడా దోహదపడుతోంది.




బ్రౌన్ శాటిన్ గౌనులో ప్రణీత సుభాష్ టైమ్‌లెస్ గాంభీర్యాన్ని అందిస్తోంది

## కొంత నిరాశ ఉంది.. కానీ, బీసీసీఐ తీసుకున్న నిర్ణయం సరైనదే: గంగూలీ



భారత్-ఆస్ట్రేలియా మధ్య జరగనున్న ప్రతిష్ఠాత్మక టెస్టు సిరీస్ (బోర్డర్ - గవాస్కర్ ట్రోఫీ) వేదికల ఎంపికపై సోషల్ మీడియాలో జరుగుతున్న చర్చపై టీమిండియా మాజీ కెప్టెన్ సౌరభ్ గంగూలీ స్పందించారు. ఈడెన్ గార్డెన్స్‌లో టెస్టు మ్యాచ్ జరగకపోవడం పట్ల బెంగాల్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా తనకు కొంత నిరాశ ఉన్నప్పటికీ, బోర్డు తీసుకున్న నిర్ణయం సరైనదేనని ఆయన అభిప్రాయపడ్డారు.“ఒక మాజీ క్రికెటర్‌గా కోల్‌కతాలో మ్యాచ్ జరగాలని నేను కోరుకుంటాను. కానీ, కేవలం సంప్రదాయ వేదికలకే పరిమితం కాకుండా దేశవ్యాప్తంగా ఉన్న ఇతర మైదానాలకూ అవకాశం ఇవ్వడం ముఖ్యం” అని గంగూలీ అన్నారు. గువాహటి, రాంచీ వంటి నగరాల్లో టెస్టులు నిర్వహించడం వల్ల అక్కడి అభిమానులకు మేలు జరుగుతుందని, ప్రస్తుతం దేశంలోని అన్ని స్టేడియాల్లోనూ ప్రపంచ స్థాయి సదుపాయాలు ఉన్నాయని ఆయన చెప్పారు.2001లో ఈడెన్ గార్డెన్స్‌లో ఆస్ట్రేలియాపై సాధించిన చారిత్రక విజయాన్ని గుర్తుచేసుకున్న దాదా, ఆనాటి ఆటగాళ్లంతా మళ్లీ ఒక చోట చేరాలని ప్లాన్ చేస్తున్నట్లు వెల్లడించారు. “మేమంతా ఈ నెలలోనే కలవాల్సి ఉంది. అయితే సచిన్ టెండూల్కర్ కుమారుడి (అర్జున్ టెండూల్కర్) వివాహం ఉండటంతో ఆ భేటీని వాయిదా వేశాం. త్వరలోనే ఆ వేడుక ఎప్పుడనేది ప్రకటిస్తాం” అని ఒక ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. తన కెరీర్‌లో లార్డ్స్ బాల్కనీలో చొక్కా విప్పిన నాట్‌వెస్ట్ ట్రోఫీ విజయం కంటే.. కోల్‌కతా, అడిలైడ్, హెడింగ్లేలలో సాధించిన టెస్టు విజయాలే తనకు ఎక్కువ సంతృప్తినిస్తాయని గంగూలీ చెప్పారు. పాకిస్థాన్ తో జరిగిన టెస్టులో సెహ్వాగ్ ట్రిపుల్ సెంచరీ గురించి చెబుతూ... “300 పరుగుల దగ్గర సింగిల్ తీయమని నేను చెప్పినా వినకుండా, వీరూ సిక్స్‌తోనే దాన్ని పూర్తి చేశాడు. త్రిశతకాలు తరచూ రావు, అందుకే అప్పుడు నేను కాస్త కంగారు పడ్డాను” అని నవ్వుతూ పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ప్రస్తుతం బీసీసీఐ ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం నాగ్‌పూర్, చెన్నై, గువాహటి, రాంచీ, అహ్మదాబాద్‌లు బోర్డర్-గావస్కర్ ట్రోఫీకి ఆతిథ్యం ఇవ్వనున్నాయి.

## ధోనీ నా ఫోన్ లిఫ్ట్ చేయడు.. ఆయనకు నాకు మాటలు లేవు









ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 సీజన్ మధ్యలో చెన్నై సూపర్ కింగ్స్ కొత్త, పాత ప్లేయర్స్ కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక రీయూనియన్ క్యాంపెయిన్ సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారింది. ఈ వేడుకలో జట్టులోని దాదాపు అందరూ స్టార్ ఆటగాళ్లు కనిపించగా, జడేజా, ధోనీ ఒకరితో ఒకరు మాట్లాడుకోకపోవడం కెమెరాలలో రికార్డు అయింది. దీంతో వీరిద్దరి మధ్య కోల్డ్ వార్ స్టార్ట్ అయిందా అనే ప్రచారం మొదలయింది. ప్రస్తుతం నెట్టింట ఈ గొడవ తెగ ట్రెండింగ్ అవుతుంది. ఈక్రమంలో ఈ వివాదంపై రవీంద్ర జడేజా మాట్లాడుతూ.. అది కేవలం టెక్నికల్ ఎర్రర్ తప్ప మనస్పర్థలు లేవని స్పష్టం చేయడంతో క్రికెట్ అభిమానులు ఊపిరి పీల్చుకున్నారు.

జడేజా మాట్లాడుతూ.. నేను రీయూనియన్‌కు వెళ్లే ముందే ‘మహీ భాయ్’కి ఫోన్ చేసి ఎక్కడ ఉన్నారో అడుగుదామని అనుకున్నా.. కానీ ఆయన ఫోన్ స్విచాఫ్‌లో ఉండటంతో.. వేడుక జరిగే ప్రదేశంలో కూడా చాలా రద్దీగా ఉండటంతో మేమిద్దరం మాట్లాడుకునే ఛాన్స్ రాలేదన్నారు. అంతే తప్ప మా మధ్య ఎలాంటి గొడవలు లేవని నవ్వుతూ ఆన్సర్ ఇచ్చాడు. ధోనీకి ఫోన్ చేయడం కంటే అతడ్ని నేరుగా కలవడమే ఈజీ, ఎందుకంటే ఆయన ఎప్పుడు ఫోన్ వాడుతారో ఎవరికీ తెలియదని రవీంద్ర జడేజా ఫన్నీ కామెంట్స్ చేశాడు. 2022 ఐపీఎల్ సమయంలో కెప్టెన్సీ మార్పుతో జడేజా, ధోనీ మధ్య గొడవలు వచ్చాయని ప్రచారం జరిగింది. కానీ 2023 ఫైనల్‌లో జడేజా ఆఖరి బంతికి ఫోర్ కొట్టి సీఎస్కేని విజేతగా నిలిపిన తర్వాత ధోనీ అతడిని ఎత్తుకుని సెలబ్రేషన్స్ చేసుకోవడంతో ఆ వార్తలకు బ్రేక్ పడింది. ద

ఇప్పుడు మళ్ళీ ఇలాంటి చిన్న చిన్న విషయాలను పెద్దవి చేయవద్దని జడేజా ఫ్యాన్స్ ని కోరాడు. ధోనీ తనకు ఎప్పుడూ గురువు, మార్గదర్శి.. అతనిపై ఉన్న గౌరవాన్ని ఎప్పటికీ తగ్గించనని జడ్డూ తేల్చి చెప్పారు. ఈ రీయూనియన్ వివాదంపై జడేజా క్లారిటీ ఇవ్వడంతో అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## పాక్ క్రికెటర్లకు కొత్త రూల్.. రాజకీయ పోస్టులు పెడితే కోటి ఫైన్!



పాకిస్థాన్ ఫాస్ట్ బౌలర్ నసీం షాకు ఆ దేశ క్రికెట్ బోర్డు (పీసీబీ) భారీ జరిమానా విధించింది. పంజాబ్ ముఖ్యమంత్రి మరియం నవాజ్‌పై సోషల్ మీడియాలో వివాదాస్పద పోస్ట్ చేసినందుకు గానూ అతడికి 72,000 అమెరికన్ డాలర్లు (పాకిస్థాన్ కరెన్సీలో సుమారు రూ. 2 కోట్లు) ఫైన్ వేసింది. ఈ ఘటన నేపథ్యంలో, కేంద్ర కాంట్రాక్టులో ఉన్న ఆటగాళ్లందరికీ పీసీబీ తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది. ఇకపై రాజకీయపరమైన పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేసింది. వివరాల్లోకి వెళితే... ఇటీవల పాకిస్థాన్ సూపర్ లీగ్ (పీఎస్ఎల్) 2026 ప్రారంభ మ్యాచ్‌కు పంజాబ్ సీఎం మరియం నవాజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆమె మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ కుమార్తె, ప్రస్తుత ప్రధాని షెహబాజ్ షరీఫ్ కు కూతురు వరుస అవుతుంది. అయితే, నసీం షా సోషల్ మీడియాలో “గడాఫీ స్టేడియంలో ఆమెకు రాణికి ఇచ్చినంత గౌరవం ఎందుకు ఇస్తున్నారు?” అని వ్యంగ్యంగా పోస్ట్ చేశాడు. గల్ఫ్ యుద్ధం కారణంగా దేశంలో నెలకొన్న సంక్షోభం దృష్ట్యా ప్రభుత్వ పొదుపు చర్యల్లో భాగంగా అభిమానులను స్టేడియాల్లోకి అనుమతించని సమయంలో ఒక రాజకీయ నాయకురాలికి ఇంతటి ప్రాధాన్యత ఇవ్వడంపై ఈ పోస్ట్ దుమారం రేపింది. ఈ పోస్ట్‌ను వెంటనే తొలగించి, తన ఖాతా హ్యాక్ అయిందని నసీం షా వివరణ ఇచ్చే ప్రయత్నం చేశాడు. అయితే, ఈ వాదనను పీసీబీ అంగీకరించలేదు. ఈ నెల 27న అతడికి షోకాజ్ నోటీసు జారీ చేసి, విచారణ చేపట్టింది. క్రమశిక్షణ కమిటీ విచారణ అనంతరం సెంట్రల్ కాంట్రాక్ట్ నిబంధనలను, సోషల్ మీడియా మార్గదర్శకాలను ఉల్లంఘించినట్లు తేల్చి రూ. 2 కోట్ల జరిమానా విధించింది. నసీం షా బేషరతుగా క్షమాపణ చెప్పినట్లు బోర్డు తెలిపింది. ఈ ఘటనకు బాధ్యుడిగా అతడి సోషల్ మీడియా సలహాదారుడిని కూడా విధుల నుంచి తొలగించి, బ్లాక్‌లిస్ట్‌లో పెట్టింది.ఈ నేపథ్యంలో ఆటగాళ్ల సోషల్ మీడియా వినియోగంపై పీసీబీ కఠిన నిబంధనలు తీసుకొచ్చింది. జియో న్యూస్ కథనం ప్రకారం.. ఇకపై బోర్డు మీడియా విభాగం నుంచి ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి రాజకీయపరమైన పోస్టులు పెట్టరాదని ఆటగాళ్లకు, వారి మేనేజర్లకు స్పష్టం చేసింది. నిబంధనలు ఉల్లంఘిస్తే కనీసం కోటి రూపాయల జరిమానా విధిస్తామని హెచ్చరించింది. రాజకీయ పోస్టులను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని బోర్డు స్పష్టం చేసింది.

Printed, published,and owned by kancherla Sandeep kumar. Published at Door. No. 19-57, Deendayalpuram, mudasarlova, Visakhapatanam, Andrapradesh 530040.
Printed at Sri Sai Ganga printer's and publications flat no. 504,Bharat towers, 5th lane, Dwarakanagar, Visakhapatanam,Andrapradesh 530016.
Editor. Kancherla Sandeep Kumar. RNI No. APTEL /2009/28868.PHONE No. 9966447776